


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 20 సెప్టెంబర్ 2025 12 పేజీలు







# నోటిఫికేషన్ ఎప్పుడు ?

- స్థానిక ఎన్నికలపై కొనసాగుతున్న సస్పెన్స్
- ఇంకా 9 రోజులే హైకోర్టు గడువు
- స్థానిక సంస్థల పోరుకు కాంగ్రెస్ ఎందుకు వెనుకాడుతోంది?
- ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆశావహులు.

సూర్య కోనరావుపేట

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సస్పెన్స్ మరింతగా పెరిగింది. హైకోర్టు సెప్టెంబర్ నెలాఖరులోగా ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశించినా.. ప్రభుత్వం మాత్రం ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడ ంతో చర్చనీయాంశమైంది. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 30లోగా ఎన్నికలు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. ఇప్పటికీ నోటిఫికేషన్ వెలువడకపోవడం దుమారం రేపుతోంది. బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వలేక పోవడంతో సమయం కోరే ప్రయత్నాలు చేస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, ద్వితీయ శ్రేణినాయకులు, కార్యకర్తలు ఆశించిన నామినేటెడ్ పదవులను భర్తీ చేయకపోవడం, కనీసం స్థానిక సంస్థల ఎన్నికలు జరిపినా ఓదార్పులభిస్తుందని భావించిన వారికి నిరాశ కలిగింది. 2లో



### ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్

# రివిజన్ చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్‌పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్‌పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి (మిగతా 2లో)







# రెండో రోజు కొనసాగిన సీబీఐ విచారణ

సూర్య, పెద్దపల్లి

వామన్ రావు దంపతుల హత్య కేసు విచారణలో సిబిఐ వేగం పెంచింది. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కోర్టుకు సిబిఐ అధికారుల బృందం వచ్చారు. హత్య కేసుకు సంబంధించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. వామన్ రావు తండ్రి కిషన్ రావు ఫిర్యాదు మేరకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాద దంపతుల (మిగతా 2లో)

### మహిళలు ప్రత్యేక ఆరోగ్య క్యాంపులను

# సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ 2లో
- స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

సూర్య రాజన్న సిరిసిల్ల



# నోటిఫికేషన్ ఎప్పుడు?

**సూర్య కోనరావుపేట**

రేవంత్ ప్రభుత్వం అధికారంచేపట్టి 20 నెలలు గడుస్తున్నా పలు పదవులను భర్తీ చేయకపోవడమే కాకుండా, స్థానిక పోరులోకి దిగడానికీ వెనుకడుగు వేస్తోందని విమర్శలువెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వం మాత్రం ఇప్పటికీనోటిఫికేషన్ పై స్పష్టమైన నిర్ణయంతీసుకోకపోవడం చర్చనీయాంశమైంది.దీంతో అధికార పార్టీ కాంగ్రెస్ వైఖరిపైఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానికసంస్థల ఎన్నికలపై ఆశలు పెట్టుకున్న నేతలు, కార్యకర్తల్లోతీవ్ర ఉత్కంఠ నెలకొంది. హైకోర్టు గడువు తీరిపోవడానికిఇంకా 9 రోజులు మాత్రమే ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సమయాన్ని ల ాగేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా చూపుతూ ఎన్నికలు వాయిదా వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక మరోవైపు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. సన్నబియ్యం పంపిణీతో కొంతమైలేజీ సంపాదించినా.. యూరియా కొరత, ఇందిరమ్మ ఇండ్లు, చిరుద్యోగుల బకాయిలు, ఆరు గ్యారెంటీల అమలులో జాప్యం వంటి అంశాలు కాంగ్రెస్కు ప్రతికూల వాతావరణాన్ని సృష్టించాయి. ఈ పరిస్థితుల్లో ఎన్నికలు జరిగితే అధికార పార్టీ తీవ్ర దెబ్బతింటుందని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తుండటం గమనార్హం. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మాత్రం ఎన్నికల నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఇప్పటికే గ్రామపం చాయతీల వార్డుల వారీగా ఓటర్ల తుది జాబితా విడుదల చేయడమే కాకుండా మహారాష్ట్ర, గుజరాత్ నుంచి బ్యాలెట్ బాక్సులు తెప్పించింది. సెప్టెంబర్ 10న జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల వారీగా పోలింగ్ కేంద్రాల జాబితాను కూడా విడుదలచేసింది. జిల్లా వారీగా చూస్తే రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 12 జెడ్పీటీసీ,12 ఎంపీపీ స్థానాలకు సంబంధించి మొత్తం పోలింగ్ కేంద్రాలను ఖరారు చేశారు.ఈ క్రమంలో ఓ వైపు ఎన్నికల కమిషన్ పూర్తి స్థాయి సన్నాహ కాలు చేస్తుంటే.. మరోవైపు కాంగ్రెస్ సర్కారు మాత్రం ఎన్నికల గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా వెనుకడుగు వేస్తోందనే ఆరోపణలు వినిపిస్తు_న్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నదని కూడా విమర్శ లు ఉన్నాయి. ఎన్నికలు నిపోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో ఆశావహులు మాత్రం ఎప్పుడైనా నోటిఫికేషన్ విడుదలవుతుందనే ఉత్కంఠలో రోజులు లెక్కపెడుతున్నారు .నోటిఫి కేషన్ఎప్పుడు..? అనే ప్రశ్న జిల్లాలో ప్రతి గ్రామం, ప్రతి కార్యకర్త నోట వినపడుతూనే ఉంది.

# మహిళలు ప్రత్యేక ఆరోగ్య క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మహిళల ఆరోగ్యం కోసం స్వస్త్ నారీ, పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం అమలు పై వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ప్రతి ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ పరిధిలో స్వస్త్ నారీ సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక వైద్యులతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని



అన్నారు. హెల్త్ క్యాంపు కు స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరయ్యేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో 99 క్యాంపులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 31 శుక్రవారాల నుండి అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది. అదే గ్రామానికి చెందిన బండారి విజయ్ తేజ 11 వ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు బండారి రజిత - రవి పటేల్, మాజీ 3 వ వార్డ్ మెంబర్ (తల్లిదండ్రులు), విశ్వ తేజ(అన్నయ్య), బండారి విమల - మల్లయ్య (బాపమ్మ-తాతయ్య) లు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంభు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవత భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని, ఈ ఆలయ ఆవరణలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని, వాడకుండా మోదుగాకులలో భోజనాలు వడ్డిస్తు, పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, ఆలయ అర్చకులు ముక్తవరపు శ్రీధరాచార్యులు, అమ్మ ఫౌండేషన్ సభ్యులు కర్రె శ్రీకాంత్, కుటుంబ సభ్యులు బండారి రజిత - రవి పటేల్, బండారి విమల - మల్లయ్య, ముదాం మౌనిక - రవి, దూలం వనజ, భగవత్ బంధువులు, భక్తులు పాల్గొన్నారు.





## అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

**సూర్య, హుజురాబాద్**

నేటి సమాజంలో బాలికలు, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, వారిని చైతన్యవంతం చేసేందుకు చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చెస్ నెట్ వర్క్, హుజురాబాద్ మున్సిపాలిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27న హుజురాబాద్ లో జరిగే చెస్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెస్ క్రీడ వల్ల మానసికంగా, ఆలోచనపరంగా మనిషి అభివృద్ధి చెందుతాడని అన్నారు. మహిళల పండుగైన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బాలికలను, మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కొంత మంది ఎన్నారైలు చెస్ నెట్ వర్క్ స్థాపించి చదరంగం క్రీడను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. హుజురాబాద్ మండలంలోని చదరంగ ఆటపై ఆసక్తి కలిగిన బాలికలు, మహిళలు తమ పేర్లను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. మూడు ఏజ్ గ్రూపులో పోటీలు నిర్వహించి ప్రథమ బహుమతి రూ. 1500, ద్వితీయ బహుమతి రూ. 1000, తృతీయ బహుమతి రూ. 500 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, డాక్టర్ సరళ, ఝాన్సీ రాణి, డాక్టర్ రేణుక, సుమలత, స్వప్న, రమ, ఓదెలు, డాక్టర్ స్వరూప రాణి, విజేందర్ రెడ్డి, మురళీ మోహన్, తులసీదాస్, వనమాల, సానిటరి ఇన్స్పెక్టర్ డి. కిరణ్, వినయ్, రమేష్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

(మొదటి పేజి తరువాయి)

సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమేష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన సీబీఐ విచారణ

(మొదటి పేజి తరువాయి)

హత్య కేసు విచారణను సిబిఐకి అప్పగించిన విషయం విధితమే. గురువారం మొదటిసారిగా జిల్లాకు వచ్చిన సిబిఐ అధికారుల బృందం వామన్ రావు స్వగ్రామం గుంజపడుగులో, మంథని కోర్టులో, హత్య జరిగిన ప్రదేశం కల్వచర్లలో విచారణ చేపట్టగా రెండో రోజు పెద్దపల్లి కోర్టులో హత్యకేసుకు సంబంధించిన పలు విషయాలను తెలుసుకున్నారు. సిబిఐ అధికారుల వెంట గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తో పాటు పలువురు పోలీసులున్నారు

## హుజురాబాద్ లో వీధి వ్యాపారుల గుర్తింపు సర్వే

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో వీధి వ్యాపారం చేసుకుంటూ జీవించే వారిని గుర్తించే సర్వేను మెప్మా నిర్వహిస్తుంది. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వీధి వ్యాపారం చేసుకునే వారిని ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేది వరకు లోక్ కళ్యాణ్ మేళా సర్వే నిర్వహిస్తున్నట్లు మెప్మా సిఎల్ఆర్పీ లు రమాదేవి స్వరూప లు తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో కరోనా సమయంలో హుజురాబాద్ పట్టణంలోని సుమారు 2000 మంది వీధి వ్యాపారులకు రుణాలు అందించడం జరిగిందని, తిరిగి వీధి వ్యాపారుల సర్వే నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు. వీరికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు కార్డులు ఇచ్చినా అనంతరం రుణాలు లభిస్తాయని అన్నారు. ఈ సర్వేలో మెప్మా సిఎల్ఆర్పీ లతో పాటు 24 మంది ఆర్పీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో రాణించిన క్రీడాకారిణి అభినందించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**



ఇటీవల వరంగల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ లో ద్వితీయ స్థానం సాధించిన కిష్టంపేట్ గ్రామానికి చెందిన మంగళరపు సహస్ర జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ క్రీడాకారిణి సహస్రను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ సర్పంచ్ లు కోల శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్,మాజీ ఏ ఎంసీ డైరెక్టర్ తిరుపతి గౌడ్,కోచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్ రాజేష్.

**సూర్య ఎలిగేడు**



రాము లపల్లి నర్సాపూర్, సుల్తాన్ పూర్ పాఠశాలలను గురువారం హైదరాబాద్ ఎస్ సీ ఈ ఆర్ టీ డిప్యూటీ డైరెక్టర్ రాజేష్ తనిఖీ చేశారు. దీనిలో భాగంగా పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలు, విద్యార్థుల ప్రగతి, మధ్యాహ్న భోజనము, ఐ ఎఫ్ పీ ప్యానల్ పనితీరు, మొదలైన అంశాలను పరిశీలించి,విద్యార్థులు సాధించిన సామర్థ్యాలను స్వయంగా పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలల్లో అమలు చేయబడుతున్న బెస్ట్ ప్రాక్టీస్,యుడైస్ ఎన్రోల్మెంట్, ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్, ఏ ఎక్స్ఎల్ తరగతులు, సాంకేతిక విద్యా విధానాన్ని పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి డిజిటల్ లెర్నింగ్ వైపు మొగ్గు చూపుతూ ఏవైతే ఉపాధ్యాయులు సూచించారో వాటికి మాత్రమే పరిమితమై, అభ్యసనను మెరుగుపరుచుకోవాలని మార్గనిర్దేశనం చేశారు. ఎలిగేడు మండలంలోని పాఠశాలను అర్బన్ పాఠశాలల మాదిరిగా ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు సామర్థ్యాలలో ముందున్నారని, ఆ పాఠశాలల అందరూ ఉపాధ్యాయులు సమష్టి కృషి వల్లనే సాధ్యమౌతు%శీ%దని చెప్పారు. జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి ఎం సి గారు నరేంద్ర చారి ఉన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 20 సెప్టెంబర్ 2025 3


# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలి

**- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వై శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ద్వితీయ సంవత్సర విద్యార్థినులు ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ జి. వనజ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెస్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు గత సంవత్సరం మంచి మార్కులతో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ లు తీసుకురావడం జరిగిందని, వారికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.ఈ సంవత్సరం కూడా ఇంకా అద్భుతమైన ఫలితాలు తీసుకొని రావాలని విద్యార్థినులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలో చదువుకు మించిన సంపద ఏది లేదని, ముఖ్యంగా అమ్మాయిలు ఉన్నత చదువులు చదువుకొని సమాజంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని అన్నారు. అనంతరం విద్యార్థినులు ఆటపాటలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మురళీ, సీతారాము,కె. సునీత, అఫ్రోజ్ సుల్తానా,శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, జబిఉల్లా,ఎం.సునీత, గంగరాజు, కృష్ణవేణి, ఆఫీస్ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.





# చందుర్తిలో నవభారత్ సాక్షరత్ కార్యక్రమం

**సూర్య చందుర్తి**



మండల స్థాయి ఉల్లాస్ ట్రైనింగ్ కార్యక్రమం చందుర్తి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని ఒక వివోఏ అలాగే ప్రాథమిక పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయులు పాల్గొని 15 సంవత్సరాలు దాటిన వయోజనులను అందరినీ అక్షరాస్యులు చేసేందుకు ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు మూడు నెలలలో నిరక్షరాశులందరూ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం రూపొందించడం జరిగినదని దీని కోసమే ప్రత్యేక తరగతులు శిక్షణ కార్యక్రమాలు ఉపాధ్యాయులకు వివోలకు నిర్వహించడం జరుగుతున్నదని మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ ఎర్ర కిషన్ గడప రఘుపతి రావు,జలంధర్ రెడ్డి,మధుసూదన్ రమేష్,అన్ని గ్రామాల వివోలు పాల్గొన్నారు.

# యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్‌లో భారీ చేరికలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సిఐటియు యూనియన్‌లో ఈరోజు సెస్ అసిస్టెంట్ హెల్పర్లు చేరారు.సుమారు 100 మంది సెస్ హెల్పర్లు సిఐటియులో చేరారు.ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి గార్డెన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ అసిస్టెంట్ హెల్పర్స్ ఈరోజు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్‌లో 100 మందికి పైగా వివిధ సంఘాల నుండి చేరడం జరిగింది.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.స్వామి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి గోవర్దన్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి.వీరికి కండువాళ్లు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.ఈ సమావేశం ఉద్దేశించి ఎన్ స్వామి,వి గోవర్దన్ మాట్లాడుతూ 2018లో అసిస్టెంట్ హెల్పర్‌గా 2020లో ప్రొఫెషన్ పీరియడ్ డిక్లేర్ ఇవ్వడం జరిగింది. అసిస్టెంట్ హెల్పర్నుండి హెల్పర్గా ప్రమోషన్ ఇవ్వాల్సింది ఉండే,ఐదు సంవత్సరాల నుండి ప్రమోషన్ ను కాలయాపన చేస్తూ వస్తున్నారు. సెస్ చైర్మన్,మేనేజ్మెంట్ కలగజేసుకొని అసిస్టెంట్ హెల్పర్లకు హెల్పర్గా పదోన్నతి కల్పించాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్‌గా కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి,రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్,శ్రీనివాస్,ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడు అంజనేయులు,నాయకులు కొమురయ్య, సిఐటియు సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,కార్యదర్శి కోడం రమణ,సెస్ అసిస్టెంట్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులపై విలాసాగర్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం

**సూర్య బోయినపల్లి**



విద్యార్థులకు రక్షణ కల్పించడంలో షీటీమ్ ఎప్పుడు అందుబాటులో ఉంటామని నేరుగా ఫిర్యాదు చేయాలని షీటీమ్ సభ్యులు ప్రమీల తెలిపారు. బోయినపల్లి మండలం విలాసాగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు షీ టీమ్ సభ్యులు పలు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ సభ్యులు ప్రమీల మాట్లాడుతూ ఆన్లైన్లో జరిగే మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు.ఎలాంటి సమస్యలు ఎదురైనా, లేదా ఎవరైనా వేధింపులకు పాల్పడినట్లు తెలిసినా వెంటనే షీ టీమ్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు వీరయ్య, శ్రీనివాస్, శ్రీలత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, ఇంచార్జ్ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకై దాతలు కృషి చేయాలి

**- వెలుముల స్వరూపరెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం,వారి కనీస అవసరాలను తీర్చేందుకుదాతలు ముందుకు రావాలని సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూపరెడ్డి పిలుపునిచ్చారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని గీతా నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గుండెల్లి వేణు దాత సహకారంతో సమకూర్చిన స్పోర్ట్స్ యూనిఫామ్ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప రెడ్డి హాజరై విద్యార్థులకు యూనిఫాంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యా విషయంలో పిల్లలపై ఉపాధ్యాయులకు ఎంతో బాధ్యత ఉంటుందో తల్లిదండ్రులకు అంతే బాధ్యత ఉంటుందని అన్నారు.విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనించాలని అన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పాఠశాలలు ప్రారంభం నుంచి పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక పాఠశాల తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో సిరిసిల్లలో ఫిజికల్ మెంటల్ గల విద్యార్థులకు ప్రత్యేక స్కూలు ప్రారంభిస్తున్నట్లు స్వరూపరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ దూస రఘుపతి,స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శారద, యూనిఫామ్ దాత గుండేటి వేణు,తిరుపతి రెడ్డి, జిందం దేవదాస్,సుభాష్ రెడ్డి,దశరథం,వంకాయల కార్తీక్,మెరుగు శేఖర్,పుల్లూరు ప్రవీణ్,అరుణ,సుగుణమ్మ,దేవకి పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత ఉత్సవ కార్యక్రమం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత ఉత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు రెండవ సంవత్సరం విద్యార్థులచే స్వాగత ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్ విద్యాధికారి వై శ్రీనివాస్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి లక్ష్యలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని క్రమశిక్షణతో కూడినటువంటి విద్య లక్ష్యాలను చేరుస్తుందని సూచించారు. ప్రతి విద్యార్థిని విద్యార్థికి బాల్యం నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని అటువంటి లక్ష్యాన్ని చేరుకునే విధంగా ఉపాధ్యాయుల చేయూత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు డాక్టర్ కే.అశోక్, అధ్యాపకులు అనూష, సరిత,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం పదిరే గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిబిరంలో 100 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ భరత్ వైద్య పరీక్షలు చేశారు.అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ పదిరే గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశం తోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడిం చారు.ఈ శిబిరంలో పదిరే గ్రామ ప్రజలు మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, శ్రీకాంత్, లక్ష్మిరాజం పాల్గొన్నారు.

# వెంకట్రావుపల్లి ఆరవ తరగతి పిల్లలకు డిక్షనరి పంపిణీ

**సూర్య బోయినపల్లి**



మండలం వెంకట్రావుపల్లి ఉన్నత పాఠశాలలో చంద్ర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షులు చెన్న మాధవుని రామరాజు ఆరవ తరగతి విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ చేయడం జరిగింది ప్రతి సంవత్సరము ఇదే మాదిరిగా నూతనంగా పాఠశాలలో చేరిన ఆరవ తరగతి విద్యార్థులకు చంద్ర ట్రస్ట్ ద్వారా రామరాజు ఇస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లి ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి,నర్సయ్య,వేణుగోపాలచారి పాల్గొని రామరాజుకు ధన్యవాదాలు తెలిపారు.

# అన్నపూర్ణకు నిలిపిన ఎత్తిపోత

**- 3.27 టిఎంసిల నీరు నిల్వ**

**సూర్య ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి శుక్రవారం నీటి ఎత్తిపోత నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్‌లో 3.27టిఎంసి నీరు చేరడంతో నిండు కుండైంది.నీటిని నిల్వవుంచారు.

# రాయికల్ పట్టణం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**- రూ. కోటి వ్యయంతో పిల్లల పార్క్ ఏర్పాటు**
**- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**సూర్య,రాయికల్**
రాయికల్ పట్టణం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణంలో రూ. 1 కోటి వ్యయంతో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటుకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యనికి,ఆహ్లాద వాతావరణానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని,పని ఒత్తిడితో కూడిన నేటి సమాజంకు పార్కులు,జిమ్ లు అత్యంత ఆవశ్యకం అన్నారు.రాయికల్‌ను మున్సిపల్‌గా చేసి,పట్టణ సుందరీకరణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయటం జరుగుతుందని, ఆరోగ్యమే మహా భాగ్యం ఆరోగ్యాన్ని మించిన సంపద లేదన్నారు.కుటుంబ సమేతంగా పార్కు లో సమయం గడపాలని,అన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.అధికారులు ఒక పద్ధతి ప్రకారం,పార్కు నిర్మాణం చేపట్టాలనీ,ప్రతి ఒక్క రూపాయి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నిధులు జగిత్యాలకు మంజూరు చేయటం జరిగిందనీ, రాయికల్ పట్టణం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్ నాగార్జున,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, నాయకులు పడిగెల రవీందర్ రెడ్డి,రవీందర్ రావు,కోల శ్రీనివాస్,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

# విద్య అనే ఆయుధం ద్వారానే ఉన్నత స్థాయికి ఎదుగుదల

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్**

**సూర్య, రాయికల్**
విద్య అనే ఆయుధం ద్వారానే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదుగుతారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ అన్నారు. రాయికల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్య అనే ఆయుధం ద్వారానే ఉన్నత స్థాయికి ఎదగగలమని, విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి భావిభారత పౌరులుగా ఎదగాలని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీ గద్దె గంగాధర్– శైలజ దంపతులు 30 వేల విలువ కలిగిన వాటర్ ప్యూరిఫైయర్ ను జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలకు అందివ్వగా దానిని జిల్లా అదనపు కలెక్టర్ రాజ గౌడు ప్రారంభించారు. దాత శ్రీ గద్దె గంగాధర్ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకొని ఈ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ను అందించడం ఆనందంగా ఉందని, విద్యార్థులు బాగా చదువుకొని సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు మాట్లాడుతూ ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటాలని పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదని,వాటర్ ప్యూరిఫైయర్ అందించిన శ్రీ




గద్దె గంగాధర్ ని మండల విద్యాశాఖ తరపున అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్,మల్లేశం,గంగాధర్, రవీందర్,గంగ జమున,సత్యనారాయణ,అలీరాజా, నాగరాజు,తిరుమల,గంగాధర్,వనిత,శివానందం, పద్మజ,శ్రీకాంత్,రాము తదితరులు పాల్గొన్నారు.

## యువకుల ఔధార్యం

**- రోడ్డు ప్రమాదాల నివారణకు స్వచ్ఛందంగా సూచిక బోర్డుల ఏర్పాటు**
**సూర్య, జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల – నిజామాబాద్ ప్రధాన రహదారిపై గాంధీనగర్ సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది వాహన చోధకులు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా మరేంతో మంది వికలాంగులుగా మిగిలి పోయారు. అక్కడ సూచిక బోర్డ్ లేకపోవడం వలననే తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన పలువురు యువకులు స్వచ్ఛందంగా ప్రమాద సూచిక బోర్డు తయారు చేపించి శుక్రవారం ఆ సూచిక బోర్డును స్వయంగా ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్వచ్ఛందంగా ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసిన యువకులు వి.లక్ష్మణ్, వి.కిరణ్, కే.మణిదీప్, జావీద్‌లను పలువురు అభినందించారు.

## దమ్మన్నపేట గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**సూర్య, మేడిపల్లి**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల లో భాగంగా 15 రోజుల పాటు బిజెపి నేతల సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మేడి పల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో బిజెపి పార్టీ మేడిపల్లి మండల ప్రెసిడెంట్ చిట్యాల సురేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిల్వ ఉన్న చెత్తను ఊడ్చి వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ దశరథ రెడ్డి, పోరుమల్ల గ్రామ మాజీ సర్పంచ్ తౌటు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, తోగిరి లక్ష్మీపతి, హనుమాన్లు, రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి,బోయిని రఘు,జింక మధు,బద్దం సాయి రెడ్డి,కుంట శ్రీనివాస్, దాసరి రఘు,అదే రమేష్,బోస్, మధు,మహేష్,రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య వైద్యశాలలో సిపిఆర్‌పై శిక్షణ

**సూర్య, పెగడపల్లి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలలో కరీంనగర్ మెడికేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఆర్ పై ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు శిక్షణ అందించారు. ఎవరైనా హార్ట్ ఎటాక్ గురైతే అత్యవసర పరిస్థితిలో సిపిఆర్ ఎలా చేయాలనే ఆందోళన ఉంటుందని, ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఉండేందుకే ఈ సిపిఆర్ శిక్షణ ఇస్తున్నట్లు ఆస్పత్రి ట్రైనర్ మహేష్ వెల్లడించారు. సిపిఆర్ నేర్చుకోవడం వల్ల ఒక మనిషిని ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ




సిపిఆర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఆర్ పై అవగాహన ఉంటే కార్డియాక్ అరెస్ట్ కు గురైన వ్యక్తిని ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రాణాపాయం నుండి కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి నరేష్, మెడికవర్ ఆస్పత్రి హెడ్ గుర్రం కిరణ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, చంద్రశేఖర్, మహేష్ పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించండి

**- మెట్‌పల్లిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన**
**సూర్య, మెట్‌పల్లి**



జీతాలు చెల్లించాలంటూ పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ద్వారా పనిచేసే ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. శుక్రవారం ఆస్పత్రి ముందు బైటాయించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, పండగ పూట పస్తులుంటున్నామని వాపోయారు. పిల్లల స్కూలు పీజులకు, కరెంట్ బిల్లు, ఇంటి అద్దె కూడా చెల్లించలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్ జీతాలు విడుదల చేయాలని వారు కోరారు.

## జిల్లాస్థాయి ఖో-ఖో టోర్నమెంట్ పోటీలకు ఎంపికైన కేరళ హైస్కూల్ విద్యార్థులు

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల మండల స్థాయిలో ఇటీవల నిర్వహించిన ఎస్జిఎఫ్ అండర్ 17 ఖో–ఖో టోర్నమెంట్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలోని కేరళ హైస్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు జె.రేవంత్, మహమ్మద్ అర్సలాన్ లు జిల్లాస్థాయి ఖో–ఖో టోర్నమెంట్‌కి ఎంపికయ్యా రు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ, ప్రిన్సిపాల్ సెలెన్ భారీ, చైర్మన్ ఎంఏ హది, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## బాలికల కళాశాల వసతి గృహంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య, జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్సి బాలికల కళాశాల వసతి గృహంలో గురువారం రాత్రి ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసతి గృహ సంక్షేమ అధికారిణి శ్రీకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థినులు నూతన దుస్తులు ధరించి రంగు రంగుల పూలతో అందంగా బతుకమ్మలు పేర్చి ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి తొట్టిలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకుని ముందస్తు బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం అనూహ్య స్పందన

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో లయన్స్ క్లబ్ గొల్లపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.గొల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ముసుగు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ప్రారంభించారు. కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు 85 హాజరు కాగా పరీక్షలు నిర్వహించి ఇందులో 50 మందిని కంటి ఆపరేషన్ల కోసం లయన్స్ క్లబ్,రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సులో తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు ముసుకు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మన కుమార్,కార్యదర్శి సాయిని నరహరి, సభ్యులు నిశాంత్ రెడ్డి, భీమ సంతోష్, వెంకటస్వామి, బల భక్తుల కిషన్, గంగారెడ్డి, బోల్లం రమేష్, తాడూరి సత్యనారాయణ, సంపత్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# పెద్దపల్లి

శనివారం 20 సెప్టెంబర్ 2025



### దసరా ఉత్సవాలను

## గతంలో కంటే మరింత వైభవంగా జరుపుకుందాం

**- నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్**

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రతి ఏడాది జరుపుకునే దసరా పండుగ ఉత్సవాలను ఈ ఏడాది మరింత వైభవంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన దసరా ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేయడానికి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, విభాగాలు తగు ఏర్పాట్లు చేసి సహకరించాలని కోరారు. సింగరేణి సంస్థ సౌజన్యంతో గత ఏడాది గోదావరి ఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో విజయదశమి రోజున ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. దసరా ఉత్సవాల నిర్వహణకు ఎన్టీపీసి సంస్థ నిధులు మంజూరు చేయగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో పనులు చేపట్టడం జరిగిందని, ఇదే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తూ మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు చేయాలని సూచించారు. ఆర్ఎఫ్ సిఎల్ కూడా ఉత్సవాల నిర్వహణలో భాగం పంచుకోవాలని, వేడుకలు సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు విద్యుత్ దీపాలు ఏర్పాటు



చేయాలని చెప్పారు. ఉత్సవాలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. స్టేడియం లో రావణ వధతో పాటు వినోదభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని, అమ్మ వారి విగ్రహాలను ప్రతిష్టించే వారు పూర్తిగా రోడ్డును ఆక్రమించకుండా కనీసం అంబులెన్స్ వెళ్ళడానికి దారి ఉంచాలని అన్నారు. అలాగే మండపాల ఏర్పాటు కొరకు రోడ్లు తవ్వవద్దని ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలని సూచించారు. రోడ్లను తవ్వుతూ ప్రభుత్వ ఆస్తులను ద్వంసం చేస్తున్న వారికి జరిమానా విధించడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ హెచ్చరించారు. నగరంలో జరుగుతున్న ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరిస్తున్న అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు శాశ్వత ప్రాతిపది కన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్ సిఎల్, జెన్ కో, ఎన్.పి.డి.సి.ఎల్, పోలీస్ తదితర అన్ని విభాగాల సహకారంతో బతుకమ్మ పండుగ, దసరా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నమని చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సింగరేణి ఆర్జీ-1 జిఎం డి.లలిత్ కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి, డిజిఎం సివిల్ వరప్రసాద్,ఆర్ఎఫ్ సిఎల్ మేనేజర్ శుక్లా, వంశీ కృష్ణ, టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్ డిఇ ప్రభాకర్, ఎడిఇలు వెంకటేశ్వర్లు, రమేష్, జిల్లా మత్స్య శాఖాధికారి నరేష్ కుమార్, నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, డిప్యూటీ తహశీల్దార్ బి.లక్ష్మీ, ఫైర్ ఆఫీసర్ రాజేశం, ఎన్టీపీసీ అధికారులు సూర్య నారాయణ, కార్తీక్, వన్ టౌన్ సిఐ ఏ.ఇంద్రసేనా రెడ్డి, ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు, ఎస్ఐ హరి శంకర్ తదితలతో పాటు పలువురు అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా నగరంలో కొత్తగా ప్రవేశపెట్టిన ఏడు స్వచ్ఛ ఆటోలను ఎమ్మెల్యే ప్రారంభించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలు రెసిడెన్సియల్ వెల్ఫేర్ సొసైటీలు ఏర్పాటు చేసుకొని సమష్టిగా కృషి చేసి తమ ప్రాంతాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం టీ జంక్షన్ వద్ద అంబేద్కర్ కూడలిలో మానవ హారం నిర్వహించారు.

## దశాబ్దాల కల నెరవేరిన వేళ

**- బ్రిడ్జి నిర్మాణానికి ఒక కోటి 55 లక్షల నిధులు మంజూరు - ఎమ్మెల్యే విజయ రమణారావుకుకు కృతజ్ఞతలు**

**- టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసిన గ్రామస్తులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తారుపల్లి నుండి మీర్జంపేట్ వెళ్లే దారిలో నక్కల ఓర్రెపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఒక కోటి 55 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలుపుతూ సీట్లు పంపిణీ చేసి తమ దశా బ్దాల కల నెరవేరిందని తారుపల్లి గ్రామస్తులతో పాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్యలు అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాం పూర్ మండ లంలోని తారుపల్లి, పెద్ద రాతుపల్లి గ్రామాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు లకు కృతజ్ఞతలు తెలుపుతూ టపాసులు పేల్చి స్వీట్ల పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల నుండి వర్షాకాలం వచ్చిందంటే తారుపల్లి, మీర్జంపేట్ గ్రామాల ప్రజలు తమ రాకపోకులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకుపోగా నక్కల వాగు పై ఒక కోటి 55 లక్షల రూపాయల నిధులతో ఐ లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం



ఎంతో అభినందనీయమన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో రాకపోకలకు సుమారు 15 కిలోమీటర్ల మేర దూరము తగ్గుతుందని, రైతుల పంట పొలాలకు వెళ్లడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. అదేవిధంగా కూనారం నుండి పెద్ద రాతిపెల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ 10 కోట్ల నిధులు మంజూరు చేయడంతో, ఈ రోడ్డు నిర్మాణం వల్ల పెద్ద రాతుపల్లి, శ్రీరాం పూర్, కునారం గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. దూరము తగ్గడంతో పాటు వ్యవసాయ భూములకు అనుసంధానం ఏర్పడి రైతుల రాకపోకలకు సులువుగా ఉంటుందన్నారు. రహదారుల, బ్రిడ్జిల నిర్మాణంతో రైతులు తమ పంటచేలాలకు వెళ్లడానికి అనుకూలంగా ఉంటుందని రైతులు బాగుపడ్డప్పుడే రాష్ట్రం బాగుంటుందన్నారు. పశు సంపద పెరుగుతుందని, రవాణా భారం తగ్గుతుందని గ్రామాల అనుసంధానం పెరిగి ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. గత పాలకులు నిర్లక్ష్యంతో పట్టించుకోక పోవడంతో దశాబ్దాల కాలం నుండి ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు నియోజకవర్గంలో అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ మును పెన్నడు లేని విధంగా నిధులు మంజూరు చేయి స్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజల పక్షాన, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు గాజనవేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, నాయ కులు మూడెత్తుల లింగయ్య, మాదాసి సతీష్, పోశాల సదానందం గౌడ్, మొగిలి సదానందం, పొట్యాల మొండ య్య, ఓరుగంటి కొమురయ్య గౌడ్, సొన్నాయి టెంకం శివరామకృష్ణ, ద్యాగేటి రామచంద్రం, మూడెత్తుల సంపత్, బండి రాజ మల్లు, ఆశాడపు సారయ్య, కొనుకటి శ్రీకాంత్, కుమార్, శ్రీధర్ రాజయ్య,నరేష్, సంపత్, రవి, ప్రభాకర్, సదానందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**




మండలములోని గౌరెడ్డిపేటలో మహిళా జూనియర్ కళాశాల హనుమంతుని పేటలో బాలుర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం నుండి వారం రోజుల పాటు ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభించారు.ఈ శిబిరానికి ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ ఫయాజ్ అలీలు ముఖ్య అతిథులుగా వేర్వేరుగా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వాలంటీర్లు స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థి దశలో సేవా గుణం అలవర్చుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి తిరుపతి,ఎన్ఎస్ఎస్ పీఓ నరహరి,జీపీవో అంజలి,వాలంటీర్లు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు**

**- సుల్తానాబాద్‌లో ప్రారంభమైన ఎస్జీఎఫ్ క్రీడలు**

**సూర్య-సుల్తానాబాద్**



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. శుక్రవారం పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 14,17 సంవత్సరాల బాల బాలికలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. మండలంలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, జిల్లా డిబిసిడివో రంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, జిల్లా డివైస్ఏ అక్కపాక సురేష్, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ లక్ష్మణ్, ఎంఈఓ రాజయ్య, నాయకులు పడాల అజయ్ గౌడ్, గాజుల రాజమల్లు, సాయిరీ మహేందర్, కందుకూరి ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, గుణపతి, పిఈటిలు సురేందర్, దాసరి రమేష్, వివిధ జోన్ల వ్యాయమ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు టి షర్ట్స్, దుస్తులు అందజేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని డప్పు కళాకారులకు గోపగోని బుచ్చి లింగయ్య-లక్ష్మి గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు గోపగోని రాజయ్య, గోపగోని శంకర్,గోపగోని సారయ్య గౌడ్, గోపగోని పరశురాములు వారి తల్లిదండ్రుల జ్ఞాపకం డప్పు కళాకారులకు టీ షర్ట్స్‌తో పాటు దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమం చేస్తామని ఈ సంవత్సరం డప్పు కళాకారులకు టీ షర్టులతోపాటు దుస్తులు పంపిణీ చేశామన్నారు. మా తల్లిదండ్రులు ఎక్కడ ఉన్న వాళ్ళ ఆత్మ శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్, నక్కల కొమురయ్య, పింగిలి మల్లారెడ్డి, పూలసాని సునీల్ రావు, కూస సతీష్, కొనుకటి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మంథని అధ్యక్షులుగా రాజ్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షులుగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన తోట రాజ్ కుమార్ పటేల్‌ను జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ నియమించారు. సంఘం జాతీయ అధ్యక్షు లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాలతో నియమించడం జరిగిందని తెలి పారు. బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తోట రాజ్ కుమార్ పటేల్ తెలిపారు.

# ఈ నెల 22 నుండి దుర్గదేవి శరన్నవరాత్రోత్సవాలు

**సూర్య జగిత్యాల అర్బన్**

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 22న దుర్గమాతాలను ప్రతిష్టించనుండగా నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేస్తున్నారు.శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రీలలితా పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జగిత్యాలతో పాటు కోరుట్లలో దుర్గమాత విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్దనుండగ జిల్లా వ్యాప్తంగా దేవి విగ్రహాలను అక్కడినుంచే కొనుగోలు చేస్తున్నారు.దసరా నవరాత్రి ఉత్సవాల కోసం బుగ్గారం మండలంలోని చందయ్యపల్లెలో యువకులు మొదటి సారి దుర్గమాతాను నెలకొల్పి ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నవదుర్గ, జయదుర్గ, వనదుర్గ, కనకదుర్గ, విజయదుర్గ తదితర పేర్లతో నిర్వాహకులు దుర్గమాతాను నెలకొల్పి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తూ అమ్మవారిని



తొమ్మిది రోజులపాటు కొలిచి దసరా పండుగ నాడు నిమజ్జనం చేస్తారు.అందులో భాగంగా బుగ్గారం, చిన్నాపూర్, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి, మల్యాల, గొల్లపల్లి, పెగడపల్లి మండలం బతికేపల్లి, జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దుర్గదేవిని ప్రతిష్టించనున్నారు.ప్రతి ఏటా అమ్మవారి ఉత్సవాలను పొలాస ఆలయంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప మాట్లాడుతూ లలితామాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి అన్నీ ఏర్పాట్లు చేశామని రోజుకో రూపంలో అమ్మవారిని అలంకరణ చేస్తామన్నారు.22 న బాల త్రిపుర సుందరిగా, 23న గాయత్రి దేవిగా, 24న మీనాక్షి దేవిగా, 25న అన్నపూర్ణ దేవిగా 26న మహాలక్ష్మి దేవిగా, 27న లలితా త్రిపుర సుందరిగా, 28న మహచండి దేవిగా, 29న సరస్వతీ దేవిగా, 30న దుర్గదేవిగా, అక్టోబర్ 1న కాళికా దేవిగా, 2న రాజరాజేశ్వరి దేవిగా అమావారిని అలంకరణ చేయగా భక్తులకు దర్శనమిస్తారని స్వరూప తెలిపారు.ఆలయాకమిటి సభ్యులు, ట్రస్టి సభ్యులు ఉత్సవాల్లో పాలుపంచుంటారన్నారు. లలితసాహస్రణామ పారాయణం గావించిన సుహాసినిలు శ్రీచక్రాలకు కుంకుమ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,చెల్లం సత్తయ్య, మార రాజేశం,కొయ్యడ రమేష్, మహేందర్, పురెళ్ల రాజన్న,పాంపట్టి సులోచన, ఉటూరి అర్చన, వనజ, ఆనంతుల అంజలి, యాంసాని రాజమణి, పూజారి పాలేపు అజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా

**- లారీ, జేసీబీ స్వాధీనం**

**సూర్య తిమ్మాపూర్**


తిమ్మాపూర్ మండలం నల్లగొండ వద్ద అక్రమంగా ఇసుకను లారీలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అనుమతి లేకుండా జేసీబీతో లోడ్ చేస్తున్న సమయంలో లారీ, జేసీబీ స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేశారు. అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్ఎండి కాలనీ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.




# గుంటూరు మిర్చి యార్డు సందర్శన

**- జమ్మికుంట మార్కెట్ పాలకమండలి స్టడీ టూర్**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్, వైస్ చెర్మన్ పాలకవర్గం అందరూ వివిధ మార్కెట్‌లను సంద ర్శించటానికి వెళ్లారు. అక్కడ జరిగే క్రయ విక్రయలను పరిశీలించడానికి స్టడీ టూర్ వెళ్లారు. ఉత్తర తెలంగాణలో రెండవ అతిపెద్ద మార్కెట్ అయినట్టు వంటి జమ్మి కుంట మార్కెట్ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో గుంటూరు మార్కెట్ మిర్చి యార్డును సందర్శించారు. అక్కడ నిత్యం జరిగేటటువంటి క్రయ విక్రయాలను సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీలు చంద్రకళ శ్రీకాంత్ వారి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టడీ టూర్‌లో జమ్మికుంట మార్కెట్ కమిటి ఛైర్ పర్సన్, పుల్లూరి స్వప్న సదానందం వైస్-చైర్మన్ ఎర్రం. సతీష్ రెడ్డి పాలకవర్గం సభ్యులు. దీక్షిత్, సూర్య, శ్రీపతి రెడ్డి, సదానందం, శ్రీనివాస్, సునీల్, సతీష్,రాజేశ్వర్ రావు, శ్రీని వాస్ రెడ్డి, రషీద్ పాషా, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి, శ్యాం మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్**

**సూర్య, రాయికల్**

రాయికల్ మున్సిపల్ పట్టణంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు మౌలిక వసతులు కల్పించేలా అధికారులు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ అన్నారు.మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పట్టణ ప్రజలకు అందజేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా అధికారులు కృషి చేయాలని,ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో అధి



కారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వార్డులలో మురికి నీరు నిల్వ ఉండకుండా పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని,ప్రజలకు క్లోరినేషన్ చేసిన త్రాగునీటిని అందజేయాలని, విద్యుత్ దీపాలు వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.అనంతరం పట్టణంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. అలాగే పట్టణ బైపాస్‌లో జరుగుతున్న డివైడర్ల నిర్మాణాన్ని పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్‌కు సూచించారు.మున్సిపల్ పట్టణానికి విచ్చేసిన అదనపు కలెక్టర్‌ను అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్,మేనేజర్ వెంకటి,పట్టణ ఏఈ లక్ష్మి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెగడపల్లి తహసిల్దారుగా ఆనంద్ కుమార్

**సూర్య పెగడపల్లి**

పెగడపల్లి మండల తహసీల్దార్‌గా ఆనంద కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన రవీందర్ నాయక్ లైంగిక వేధింపుల కేసులో అరెస్టై, సస్పెండైన విషయం తెలిసిందే. దీంతో మేడిపల్లి నాయబ్ తహసీల్దార్ ఆనంద్ కుమార్ కు పెగడపల్లి తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యాలయ సిబ్బంది నాయబ్ తాసిల్దార్ లాస్య శ్రీ, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఆర్ఐలు శ్రీనివాస్, జమున సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# స్వచ్ఛతపై విద్యార్థులతో మానవహారా ర్యాలీ

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**- ఎంపీడీవో ఓదెల రామకృష్ణ**

**సూర్య కోరుట్ల రూరల్**

స్వచ్ఛతాహి సేవ ఈసంవత్సరానికి సంబంధించి కల్లూరు గ్రామంలో కేజీబీవీ విద్యార్థులతో స్వచ్ఛత ర్యాలీ, మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోనిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించు కోవాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకూడదని, పరిసరాలు శుభ్రంగా ఉంచడంలో అధికారులకు సహకరించి బాగస్వాములు కావాలని, ఎంపీడీవో వోదెల రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి, గ్రామకార్యదర్శి సరిత పాల్గొన్నారు.

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చిన అంగారిక టౌన్ షిప్ అసోసియేషన్ ప్రతినిధులు

**- అభివృద్ధి పరచుతాం అని భరోసా ఇచ్చిన సు సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**

తిమ్మపూర్ మండలం రామకృష్ణా కాలనీ లోని అంగారిక టౌన్ షిప్ ప్లాట్ల వేలం ద్వారా వచ్చిన మొత్తం దాదాపు 150 కోట్ల రూపాయలు గత ప్రభుత్వం వాడుకుందని కనీస సదుపాయాలు కల్పించాలన్న సోయి కూడా వాళ్లకు లేదని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పెద్దలతో అధికారులతో మాట్లాడి సుడా చైర్మన్ గా శాయశక్తులా కృషి చేస్తున్నానని రెండు కోట్లతో అంతర్గత రోడ్లు ఫార్మేషన్ చేశామని 20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామనీ అప్పుడు అమ్మగా మిగిలిన 32 ప్లాట్లను విక్రయించి వచ్చిన రూపాయలతో అయినా అభివృద్ధి చేయడం కోసం కలెక్టర్ ద్వారా హౌసింగ్ డిపార్ట్మెంట్ అనుమతి కోరామని నరేందర్ రెడ్డి తెలిపారు.



# మహాధర్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య, వీణవంక**



పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చనందున శనివారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీల వద్ద మహా ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వీణవంక మండల ఇంచార్జి దేవుని రవీందర్, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ హుజురాబాద్, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపల్లి రమేష్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, ఎంఎస్పి, విలేజ్ అధ్యక్షులు ప్రత్యేక చొరవ తీసుకొని వికలాంగులను, వృద్ధులను, వితంతులను, ఒంటరి మహిళలను, మేడి, చేనేత, గీత కార్మికులను, డయాలసిస్, హెచ్ఐవి పేషెంట్లను సమీకరించి సకాలంలో గ్రామ పంచాయతీల ముట్టడిని విజయవంతం చేయగలరని కోరారు.

# మల్యాలలో సేవాపక్వాడ్ కార్యక్రమం

**సూర్య చందుర్తి**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర అలాగే జిల్లా పార్టీ పిలుపుమేరకు చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో సేవ పక్షం (సేవ పక్వాడా) కార్యక్రమం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటాడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు లోకోజి సతీష్, మట్కా మల్లేశం.సీనియర్ నాయకులు పత్తిపాక శ్రీనివాస్. చిలుమల హనుమయ్య చారి. దళిత మోర్చా మండల అధ్యక్షులు పాటి సుధాకర్. మండల కార్యదర్శి కొక్కుల నరేష్. యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్. నాయకులు బోరిగయా తిరుపతి. బూత్ అధ్యక్షులు జలగం శ్రీనివాస్. తోట శంకర్. దుర్శట్టి రాజు. మూడపల్లి ముఖేష్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**సూర్య కోరుట్ల టౌన్**



మెట్రో పాలిటన్ సిటీ క్రిమినల్ కోర్టులో,నాగర్ కర్నూలు కోర్టు ఆవరణలో న్యాయవాదులపై దాడిని నిరసిస్తూ శుక్రవారం కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. చట్టానికి, కోర్టుకు, కక్షీదారులకు న్యాయవాది వారధిగా విధులు నిర్వహిస్తుంటారని,అలాంటి న్యాయవాదుల పైన భౌతిక దాడికి పాల్పడటం అనేది చట్ట రిత్యా నేరమన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిం చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ చట్టం అమలు లోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ఉపాధ్యకులు కస్తూరి రమేష్,సీనియర్ ఈసి సభ్యులు కడకుంట్ల సదాశివ రాజు, గోనె సదానంద నేత,తన్నీరు శ్రీనివాస్ రావు,శ్రీనివాస్,రాజశేఖర్,సుతారి నవీన్, వివేక్, ఉమ, అనిల్, రాము, న్యాయవాదులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో
# పాత డ్రైన్లు పునరుద్ధరించాలి
### - బీజేపీ నేత వై. సునీల్ రావు డిమాండ్



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పాత డ్రైన్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటిని తక్షణమే మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని బీజేపీ నేత, మాజీ మేయర్ వై. సునీల్ రావు డిమాండ్ చేశారు. గత 15-20 సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైన్ల కెపాసిటీ ప్రస్తుత పరిస్థితులకు సరిపోకపోవడంతో పాటు, వరుస వర్షాల ఒత్తిడితో చాలాచోట్ల వాల్‌లు కూలిపోయి ప్రమాదకర స్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. 53వ డివిజన్ కాశ్మీర్ గడ్డలో మాజీ కార్పొరేటర్ టి. చంద్రమౌళి, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి అపూర్వ కాలేజ్ సమీపంలోని డ్యామేజ్ అయిన పెద్దమోరిని పరిశీలించిన సునీల్ రావు, ఈ డ్రైన్ కూలిపోవడం వలన టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కలెక్టర్ ఆఫీస్, అంబేద్కర్ స్టేడియం, కోతిరాంపూర్ దెద్దులమ్మ కుంట వరకు ప్రయాణించే ప్రజలకు తీవ్ర ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మార్గంలో అనేక స్కూల్స్, కాలేజీలు, హోటల్స్ ఉండటంతో రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఎవరైనా డ్రెయిన్‌లో పడితే ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఇటీవలి వరదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వంచే కేటాయించిన ఫ్లడ్ డ్యామేజ్ నిధులను వినియోగించి ఈ డ్రైన్లను వెంటనే పునరుద్ధరించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. అధికారులు కూడా 15 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్టు వెల్లడించారు. నగరంలో కొత్తగా నిర్మించిన డ్రైన్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకపోయినా, పాత డ్రైన్లు మాత్రమే వరద నీటి ఒత్తిడిని తట్టుకోలేక దెబ్బ తింటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, బీజేపీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ మేదో మదన సమావేశానికి బయలుదేరిన బీసీ సంక్షేమ సంఘ నాయకులు

**సూర్య కరీంనగర్**



బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై భవిష్యత్తు కార్యాచరణ బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా దసరా పండుగ తరువాత భువనగిరిలో లక్షలాది మందితో నిర్వహించబోయే నవంబర్ 9వ తేదీన జరిగే బహిరంగ సభ బీసీల యుద్ధభేరిని విజయవంతం చేయడానికి, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రాజకీయ కార్యాచరణ బీసీ ఉద్యమ నిర్మాణ గ్రామ పట్టణ మండల, నియోజకవర్గాల కమిటీల పట్టిష్ఠ పరచడం బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘాలను బలోపేతం చేయడానికి బీసీ విద్యార్థి యువజన ఉపాధ్యాయ ఉద్యోగ మహిళ మేధావుల కళాకారుల సంఘాల రాష్ట్ర స్థాయి సభలు సమావేశాన్ని నిర్వహించడం బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం ఎజెండా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవర కొండ సంతోషి లక్ష్మి, పురుషోత్తం, ఆశిష్ గౌడ్, శ్రీనివాస్, రవీందర్, హుజురాబాద్ మహిళ అధ్యక్షురాలు పల్లబోయిన తిరుమల, జోలపురం శ్రావణి, తనుగుల సుమలత, ఆకుల తిరుమల, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత మన అందరి బాధ్యత
### - మండల అభివృద్ధి అధికారి రాము

**సూర్య గంగాధర**



స్వచ్ఛత మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలి, మనసు స్వచ్ఛత మనిషి స్వచ్ఛత పరిసరాలు స్వచ్ఛత మానవ సమాజానికి స్వస్థతకు మార్గదర్శకాలని ఎంపీడీవో దమ్మని రాము అన్నారు. బూరుగుపల్లి గ్రామంలో జిల్లా యూనిసెఫ్ స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. ఇందులో కొబ్బరి నూనె బెల్లము సబ్బులు మొదలగు కిట్లను పారిశుద్ధ సిబ్బందికి అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్తు నిర్దేశమునకు పలు సూచనలు చేస్తూ ప్రసంగించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్ వర్మి కంపోస్ట్ లేబరేటరీ భోజనం ప్లేట్ల ఏర్పాటు తదితర వినూత్న కార్యక్రమాలు పిల్లలు తయారు చేసిన ప్రయోగాలు అభినందనీయమని కొనియాడారు. యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి మాట్లాడుతూ స్వచ్ఛత పై విద్యార్థులచే క్విజ్ నిర్వహిస్తూ సమాధానాలు రాబట్టారు. తడి పొడి చెత్త వ్యక్తిగత శుభ్రత పరిశాల శుభ్రత అంశాలపై స్వచ్ఛభారత్ ప్రతినిధి రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గౌరీ రమేష్, పంచాయతీ కార్యదర్శులు గంగాధర, సాయిలు, సిహెచ్ మమత, కరోబార్ తిరుపతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివి

**సూర్య, హుజురాబాద్**



సమాజ అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు ఎనలేనివని, ఉపాధ్యాయుల బోధనలతో రేపటి భావి భారత పౌరులు తయారవుతారని హుజురాబాద్ ఎంఈఓ బి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో హుజురాబాద్ మండల స్థాయి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి తరం బాగుపడాలంటే ఉపాధ్యాయులు చేసే కృషి గొప్పదని అన్నారు. కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ రేపటి తరం బాగుందంటే అది ఉపాధ్యాయుల వల్లనేనని అన్నారు. ఈ సందర్భంగా వారి వారి సబ్జెక్టుల్లో ప్రతిభ కనబరిచిన హుజురాబాద్ మండలంలోని 17 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను, 14 మంది ప్రైవేటు ఉపాధ్యాయులను ప్రశంసా పత్రాలతో పాటు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు భాగ్యరేఖ, ఆదర్శన్ రెడ్డి, చక్రధర్, సంజీవ్, శ్రీనివాస్, సంపత్, పలువురు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతం
### - పులి అశోక్ రెడ్డి

**సూర్య, వీణవంక**




ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైన దని ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీణవంకలో గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా, ఎన్.సి.సి అధికారిగా ఎంతోకాలం విధులు నిర్వహించిన బాదం సురేష్ బాబు ఇటీవల గెజిటెడ్ హెడ్ మాస్టర్‌గా పదోన్నతి పొందుతూ తన విద్యాభ్యాసం జరిగిన జమ్మికుంట బాయ్స్ హైస్కూల్‌లో బాధ్యతలు స్వీకరించడంతో వీణవంక పాఠశాలలో ఆయనకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ సురేష్ బాబు తన విధుల్లో అంకితభావం, క్రమశిక్షణతో విద్యార్థులకు మార్గదర్శకత్వం చూపిస్తూ, ఎన్.సి.సి ద్వారా అనేక మంది విద్యార్థుల్లో క్రమశిక్షణ భావాన్ని నాటారని పేర్కొన్నారు. ఇలాంటి అద్భుతమైన వ్యక్తి మన పాఠశాలలో పని చేయడం మా అదృష్టం అని, ఆయన తన చదువుకున్న పాఠశాలలోనే హెడ్‌మాస్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవకరమైన విషయం అని పేర్కొన్నారు. వీడ్కోలు కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు భావోద్వేగంగా సురేష్ బాబు సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సురేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా బతుకమ్మ కార్నివల్, పల్లకి సేవ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో బతుకమ్మ కార్నివల్, పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ అధినేత డా. వి.నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, కోలాటలు సందడి వాతావరణాన్ని కలిగించగా, పల్లకి సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సర్కిల్‌లో ఆటోమేటిక్ మీటర్ రీడింగ్ ప్రారంభం

**సూర్య కరీంనగర్**



హెచ్‌టీ విద్యుత్ వినియోగదారులకు వేగవంతమైన, పారదర్శకమైన, లోపాలు లేని బిల్లింగ్ అందించేందుకు ఆటోమేటిక్ మీటర్ రీడింగ్ (AMR) వ్యవస్థను ప్రవేశపెట్టామని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేశ్‌బాబు తెలిపారు. పరిశ్రమలలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఈ స్మార్ట్ మీటర్ సిస్టమ్‌లో 4జీ సిమ్ ద్వారా డేటా నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరుతుందని, దీంతో మాన్యువల్ తప్పులు లేకుండా 30 రోజుల్లో కచ్చితమైన బిల్లింగ్ పూర్తవుతుందని చెప్పారు. విద్యుత్తు సరఫరాలో వచ్చే హెచ్చుతగ్గులు త్వరగా గుర్తించవచ్చని, సిబ్బంది సమయాన్ని కూడా ఆదా చేస్తుందని వివరించారు.

## విద్యోదయాలో బతుకమ్మ సంబరాలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో అకాడమిక్ డైరెక్టర్ ఎబుసి మహాలక్ష్మి, మేనేజింగ్ డైరెక్టర్ ఏబూసి ఆర్యన్ కౌశిక్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ మహిళలకు అతి ముఖ్యమైన పండుగని అన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను రూపొందించి గౌరమ్మను అలంకరించి ప్రకృతి మాతగా పూజలు జరుపుతామని ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం సుభాష్ నగర్ గ్రామంలో ఎల్ఎండి కాలనీ పోలీసులు సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. సోషల్ మీడియాలో తెలియని లింకులు ఓపెన్ చేయడం, గుర్తు తెలియని అప్లికేషన్లు, వెబ్‌సైట్లను ఉపయోగించడం వల్ల డబ్బులు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్నాయని, అలాగే ఇన్వెస్ట్మెంట్ పేరుతో మోసపూరిత వాగ్దానాలకు బలికావద్దని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. సైబర్ నేరాల నుండి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

## సదిశ ఫౌండేషన్ విద్యార్థులకు ట్రాక్ షూట్స్ షూస్ వితరణ

**సూర్య చొప్పదండి**



రేవెల్లి వాస్తవ్యులు ముచ్చెర్ల గోవర్ధన్ రెడ్డి వ్యవస్థాపకులుగా నిర్వహిస్తున్న సదిషా ఫౌండేషన్ శుక్రవారం యుపిఎస్ రేవెల్లి పాఠశాలకు రూ. 25000 విలువైన ట్రాక్ షూట్స్, షూస్‌ని విద్యార్థులకు అందజేశారు. గతంలో మండల స్థాయిలో ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచిన కె.సాహిత్య, ఏ.వైష్ణవిలకు ఒక్కొక్కరికి రూ. 1116 నగదు ప్రోత్సాన్ని అందించారు. హెచ్ఎం సిరిపురం ఆనందం మాట్లాడుతూ సదిశ ఫౌండేషన్ పాఠశాలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభావంతులైన నిరుపేదలను ప్రైవేట్ కళాశాలలో సొంత ఖర్చుతో చదివిపిస్తున్న తీరును అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డి, అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలి

## - ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

జిల్లాలో నమోదు అయిన సైబర్ నేరాల కేసుల విచారణ, దర్యాప్తు వేగవంతం చేయడం లక్ష్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా లో నమోదు అవుతున్న సైబర్ నేరాల సంఖ్య , సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల పట్టివేత, బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, ప్రతి పోలీస్ అధికారి సైబర్ నేరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి వెంటనే కేసు




నమోదు చేసి, బాధితుల డబ్బులు ఫ్రీజ్ చేయ డానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో లో నమోదైన సైబర్ క్రైమ్ కేసుల ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని సి.ఐ లకు సూచించారు. అలాగే జిల్లా సైబర్ సెల్ తో ప్రతి పోలీస్ స్టేషన్ అదికారులు సమన్వయంతో పని చేయాలని,తాజా సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకింగ్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాకింగ్, లాటరీ మోసాలు, ఉద్యోగాల పేరుతో డబ్బులు దోచుకోవడం వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వీటి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 గురించి ప్రజల్లో మరింత ప్రచారం చేయాలని అన్నారు.పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన సదస్సులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, సి.ఐ లు అనిల్ కుమార్,సురేష్,రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, కరుణాకర్,రవి, సైబర్ క్రైమ్ ఎస్.ఐ కృష్ణ, సైబర్ క్రైమ్ వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ బతుకమ్మ వేడుకల్లో సందడి చేసిన సినీ హీరో శ్రీకాంత్

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగను చాలా వైభవంగా జరుపుకుంటారని, ప్రకృతిని ఆరాధించేటువంటి గొప్ప పండుగని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ తో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సందడిగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ బతుకమ్మ ఉత్సవ్ వేడుకలకు ఆత్మీయ అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు చాలా ప్రత్యేకత ఉన్నదని మరియు మహిళలకు చాలా విశిష్టమైనదని తెలిపారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పండు గలను చాలా వైభవంగా నిర్వహిం చుకోవాలని తెలుపుతూ





ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించాలని గుర్తు చేశారు. కష్టపడే వారికి విజయం ఎల్లప్పుడూ వెంబడి ఉంటుందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అందిస్తున్నటువంటి విద్యా విధానం చాలా ఆదర్శనీయమైనదని ప్రముఖంగా విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి యొక్క ధృఢ సంకల్పం చాలా ఆదర్శనీయమని కొనియాడుతూ వారి సారథ్యంలో విద్యాసంస్థలు చాలా దిగ్విజయంగా కొనసాగడమే కాకుండా విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తును అందజేస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు కరీంనగర్లో నిర్వహిస్తున్న తన చిత్ర షూటింగ్లో భాగంగా ఈ పాఠశాలకు రావడం చాలా గర్వకారణం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో దర్శకులు నాగేశ్వర్ రెడ్డి, నిర్మాతలు ఏం.చందు, ఎన్ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.పాఠశాలకు విచ్చేసిన శ్రీకాంత్ ను విద్యార్థులు ఆప్యాయతగా కలిసి వారి యొక్క అభిమానాన్ని చాటడమే కాకుండా వారితో సెల్ఫీలు దిగి ప్రాంగణాన్ని మరింత సందడిగా చేశారు.ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరి విద్యార్థులు పాల్గొన్నారు.


# ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారానే క్యాన్సర్ నివారణ

## - మూఢనమ్మకాలు నమ్మవద్దు సైన్స్‌నీ నమ్మాలి

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారానే క్యాన్సర్ ను నివారించవచ్చని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒమేగా,సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్,ఆపి,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి,పరీక్షల సరళిని జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ రోగం వచ్చాక చికిత్స కన్నా,రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం,ముందస్తు పరీక్షలు చేయించు కోవడం ఉత్తమం అన్నారు.ప్రజలు రోజు వారి జీవన విధానం, వ్యాయామం,వాకింగ్ ద్వారా ఆరోగ్యంగా ఉంటారనీ,మూఢనమ్మకాలు నమ్మవద్దనీ,సైన్స్ ను నమ్మి ముందస్తు చికిత్స చేయడం ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యమవుతుందినీ ఆయన అన్నారు.గ్రామాల్లో,పట్టణాల్లోప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చన్నారు.ప్రధానంగా మహిళలు




ఆరోగ్య వంతంగా ఉంటేనే,సమాజం,కుటుంబం బాగుంటుందన్నారు.4 దశాబ్దాలుగా రోటరీ క్లబ్ సేవలు అందిస్తుందనీ,జగిత్యాల పట్టణంలో మొదటి పార్కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఫైర్ స్టేషన్ కూడా రోటరీ క్లబ్ ఆద్వర్యం లో శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు.ప్రపంచ వ్యాప్తంగా పోలియో నివారణ లో రోటరీ క్లబ్ క్రియాశీలక పాత్ర వహించిందనీ, రోటరీ క్లబ్ సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,రోటరీ క్లబ్ అధ్యక్షులు చారి,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్,టివి సూర్యం,కమిషనర్ మనోహర్, తహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి, డా.రజిత,డా.రంగనాథ్,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డా. శశికాంత్ రెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ గన్నె రాజీ రెడ్డి,నిమ్మల శేఖర్ రెడ్డి,లక్ష్మీనారాయణ,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ ఆలయంలో దొంగల బీభత్సం

## - సీసీ కెమెరాలు ధ్వంసం చేసిన దొంగలు

## - బంగారం, వెండి ఆభరణాలు అపహరణ

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టణ శివారులోని మహాలక్ష్మి దేవాలయం వద్ద స్వర్ణకార సంఘం సభ్యులు నిర్మించిన పోలేరమ్మ ఆలయంలో గురువారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఆలయం చుట్టూ ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసి, ఆలయ గేటును బద్దలు కొట్టి అమ్మవారి వెండి పట్ట గొలుసులు, బంగారు ముక్కు పుడక, బంగారు బొట్టుబిళ్ళ ఎత్తుకెళ్లారు. కాగా పోలేరమ్మ ఆలయంలో దొంగలు చోరీ చేయడం ఇది ఐదోసారి. చోరీ పై స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ పోలీసులకు పిర్యాదు చేశాడు.



# స్వచ్ఛత హి సేవా పోస్టర్ ఆవిష్కరణ

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల కలెక్టరేట్లో స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాల పోస్టర్‌ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శుక్రవారం ఆవి ష్కరించారు. జీవన విధానంలో ఆరోగ్యం స్వచ్ఛతను పాటించడం మనందరి బాధ్యత అందుకే ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు. ఎవరి కుటుంబం పరిధిలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దాదాపు దరిచేరవని తెలిపారు. ప్రతి గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు జగిత్యాల జిల్లాలోని అన్నీ గ్రామలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు చెత్త నిల్వ ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రంగా , పాఠశాలలు, ఏడబ్ల్యూసి, పీహెచ్సి, మార్కెట్, పబ్లిక్ ప్లేసేస్, దేవాలయాలు, శుభ్ర పరచడం, ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు పరిశుభ్రతా అవగాహన కార్యక్రమాలు, ఎం పి హెచ్ డబ్ల్యూ లకు హెల్త్ క్యాంపస్ లు నిర్వహించడం, సింగల్ యుజ్ ప్లాస్టిక్ నష్టాల గురించి వివరించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి ని ఉత్సవంలా జరపాలని తెలిపారు. సెప్టెంబర్ 25న ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమాన్ని అందరు కలిసి ఒక గంట శ్రమదానంతో గ్రామంలోని ప్రజా స్థలల్లో చెత్తను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ , డిఆర్డివో రఘువరన్, మరియు ఎస్బిఎం కన్సల్టెంట్ లు ఎం.హరిణి, జి. చిరంజీవి లు పాల్గొన్నారు .

# చికిత్స పొందుతూ యువకుడి మృతి

**సూర్య ఎలిగేడు**

మండలం లోని దూళికట్ట గ్రామానికి చెందిన రేండ్ల రమేష్ ఈ నెల 16వ తారీఖున దూళికట్టలోని తాళ్ల వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినాడు అతన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించి మెరుగైన చికిత్స గురించి కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రి అయిన శ్రీ మీద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈరోజు 12:43 %గూవీ% గంటలకు మరణించినారు అని ఆసుపత్రి వైద్య సిబ్బంది తెలియపరిచినారు. రమేష్ తండ్రి అయిన వెంకటేశం తన కొడుకు కూలి పని చేస్తూ ఆర్మీ మరియు పోలీసు పరీక్షలు చదువుతున్నారని గతంలో పలుమార్లు ఆర్మీ పరీక్ష రాసి మెడికల్ లో కంటిచూపులోకం వల్ల ఫెయిల్ అయినాడని చెప్పి బాధపడే వాడని అందువల్ల గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయినాడు అని పోలీసు వారికి దరఖాస్తు ఇవ్వగా పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు.

# అబద్ధాలు ఆడడంలో కాంగ్రెస్ పార్టీకే చెల్లు బాటు

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**సూర్య, పెగడపల్లి**

ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం రాజ్యాంగం గుర్తుకొస్తాయని, అబద్ధాలు ఆడడంలో కాంగ్రెస్ పార్టీకి చెల్లుబాటు అవుతుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం పత్రిక సమావేశంలో సత్యం మాట్లాడుతూ రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకొని ప్రజాస్వామ్యం,రాజ్యాంగం ప్రమాదంలో పడిందని మైనారిటీలు, రిజర్వేషన్లు ప్రమాదంలో ఉన్నాయని, హిందీ భాషను రాష్ట్రాలపై బలవంతంగా రుద్దడం వలన ప్రాంతీయ భాషలు ప్రమాదంలో పడ్డాయని దుష్ప్రచారం చేస్తూ అబద్ధాలాడడంలో కాంగ్రెస్ పార్టీకే చెల్లుబాటు అవుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా మీ ఓటు ప్రమాదంలో పడిందని ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వం కలిసి మీ ఓటును దొంగిలిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ



తప్పుడు ప్రచారం చేస్తుందని, ఇవన్నీ ఏవీ ప్రమాదంలో పడలేదని ప్రమాదంలో పడింది 65సంవత్సరాలు దేశాన్ని పాలించిన నెహ్రూ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో పడబోతుందని తెలుసుకొని దేశప్రజల దృష్టిని మరల్చడానికి ఓటు చోరీ అంటూ రోడ్లపై తిరుగుతున్నారని పేర్కొన్నారు.స్వాతంత్రానంతరం నెహ్రూ కాలం నుండి అసలైన ఓటు చోరీ కి పాల్పడింది నెహ్రూ కుటుంబ సభ్యులేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భారతదేశాన్ని ధర్మ సత్రంగా మార్చి పాకిస్థాన్,ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ ల నుండి వచ్చిన రోహింగ్యాలకు అక్రమ చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించి ఓటు బ్యాంకుగా మార్చుకుందని ఆరోపించారు.ఆపరేషన్ సింధూర్ ను పాక్ విదేశాంగ మంత్రి ఒప్పుకున్న రాహుల్ ఒప్పుకోలేదని, ఇప్పుడు నేపాల్ లో జరిగిన సంఘటన భారత్ లో జరిగే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించడం శత్రుదేశాలకు మద్దతు తెలిపే విధంగా ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్యారంటీ వారంటీ అయిపోయిందని అందుకే మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు శేరు అంజన్న తోడేటి గట్టయ్య బిజెవైఎం నాయకులు పూసాల సునీల్,మహేష్, శ్రీరామ్ చారి,చిక్కుల మహేశ్, భాసవేణి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు గుంతలను పూడ్చి వేయించిన మాజీ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ నుండి పెంచికల్ పేట్ రహదారి సిద్దిపల్లె స్కూల్ వద్ద ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన రోడ్డు గుంతలను మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్, సిద్దిపల్లె మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్ పూడ్చి వేయించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తాను ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు.



## ఆయిల్ పామ్ తోటల పై అవగాహన...

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని బొంకూర్ మరియు వెనుగుమట్ల, దట్నూర్, రాపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామంలో ఉద్యాన శాఖ మరియు లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల వయసున్న ఆయిల్ పామ్ తోటలలో పరాగ సంపర్కం కోసం ఉపయోగపడే కీటకాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా లోహియా ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ విజయ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో 2022-23 వ సంవత్సరంలో పెట్టిన ఆయిల్ పామ్ తోటలు ప్రస్తుతం 3 సంవత్సరాల వయస్సు గలవనీ, ఈ సమయంలో తోటల నుండి దిగుబడి తీసుకోవడానికి ఎలైడోబియస్ కామెరూనికస్ అనే కీటకాలను విడుదల చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆయిల్ పామ్ లో ఒకే మొక్కపై ఆడ మరియు మగ పుష్పాలు పూస్తాయని, వాటిలో పరాగ సంపర్కం జరిపి పిందెలు కట్టడానికి ఈ కీటకాలు పుప్పొడిని ఆడ పూల వద్దకు చేర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని, తద్వారా పిందె కట్టే శాతం పెరిగి నాణ్యమైన దిగుబడి 6 నెలలో చేతికి అందుతుందని తెలిపారు. ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 19107/- ఉందని, ప్రతి నెల ఆదాయాన్నిచ్చే ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. 3 సంవత్సరాల వయసున్న అన్ని తోటలలో ఈ కీటకాలు విడుదల చేస్తామని తెలిపారుఈ కార్యక్రమం లో లోహియా ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ విజయ్ భరత్, ఫీల్డ్ ఆఫీసర్ సంజీవ్, రైతులు పాల్గొన్నారు.

## కస్తూరిబా విద్యాలయంలో స్వచ్ఛత ఉత్సవాలు

**సూర్య, పెగడపల్లి**



మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం స్వచ్ఛతా హి సేవ పక్షోత్సవాల్లో భాగంగా ఏక్ పెడ్ మాకే నామ్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మొక్కలను నాటి పక్షోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ మీనాక్షి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, క్షేత్ర సహాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతోపాటు పరిసరాలపై అవగాహన కల్పించాలి

### - జడ్పీ సీఈవో,మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి

**సూర్య, రాయికల్**



విద్యార్థులకు విద్యతోపాటు పరిసరాల పరిశుభ్రత సంరక్షణ అలాంటి అంశాలపై అవగాహన కల్పించాలని జెడ్పి సీఈవో మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి అన్నారు. రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను ,వంటగదిని, భోజన శాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని,అలాగే భోజన వసతిని పరిశీలించి,విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని,తద్వారా వాతావరణ కాలుష్యం జరగకుండా చర్యలు చేపట్టవచ్చని ఆయన అన్నారు. అనంతరం తల్లిదండ్రుల నుండి పాఠశాలలో నెలకొన్న సమస్యలు గూర్చి విద్యార్థుల చదువు గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో నరేష్,ఎంపీడీవో చిరంజీవి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ లో మెగా వైద్య శిబిరం

**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి శ్వాశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భాగంగా శుక్ర వారం మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల వైద్యాధికారిణి డాక్టర్ రాధారెడ్డి తెలిపారు.జగిత్యాల జిల్లా మత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సాకేత్ రెడ్డి 6గురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అలాగే 150 మందికి పరీక్షలు మందులు అందించారు.32 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, మండల వైద్యాధికారిని డాక్టర్ రాధారెడ్డి,తహసిల్దార్ వహీదుద్దీన్, సిహెచ్ఓ కుద్దూస్,నర్సింగ్ ఆఫీసర్ దామోదర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలో సెలెక్ట్ అయినకొడిమ్యాల,జూనియర్ కళాశాల విద్యార్థులు

**సూర్య, కొడిమ్యాల**



నెట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారు జిల్లా స్థాయి జూనియర్ పోటీలను, శ్రీ ప్రతిభ స్కూల్,నూకపల్లి, మల్యాల, జగిత్యాల జిల్లాలో నిర్వహించగా. జగిత్యాల జిల్లా తరఫున ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల విద్యార్థులు దుబ్బాక రిశ్వంత్, కే తరుణ్ లు జూనియర్ నెట్ బాల్ ఆటలో, తమ ప్రతిభను చూపించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. అలాగే ఎస్ జి ఎఫ్ అండర్ 17 వాలీబాల్ ఆటలో జిల్లా స్థాయికి, వి మోహన్ సెలెక్ట్ అయ్యారు. రాష్ట్ర స్థాయికి మరియు జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను శుక్రవారం రోజు ప్రిన్సిపాల్ కే.వేణు, స్పోర్ట్స్ ఇంచార్జ్ ఎకనామిక్స్ లెక్చరర్ బండ్ల భాస్కర్ మరియు కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు అభినందించారు.

## సిరిసేడులో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు

**సూర్య, ఇల్లందకుంట**




ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో శుక్రవారం స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా జనరల్ ఫిజీషియన్ చే, స్పెషలిస్ట్ డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ తులసీదాస్ మండల పి హెచ్ సి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీపీ షుగర్ రక్తహీనత వంటి టెస్టులు చేసి మందులు అందించడం జరిగిందని, ప్రైవేట్ లో బీపీ షుగర్ మందులు వాడుతున్న వారికి గవర్నమెంట్ లో ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి మహిళ తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, రక్తహీనత డెంగ్యూ మలేరియా వంటి టెస్టులకు పూర్తిస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇల్లందకుంటలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యులు డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ హిమజ, వైద్య సిబ్బంది శ్యామల, సత్య, బాలశౌరి, ఆశాలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



నిరుపేద కుటుంబానికి శుక్రవారం యువనేత మద్దుల ప్రశాంత్ పటేల్ తన వంతు సాయం చేసి అండగా నిలిచారు. వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన దాసారపు నర్సయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మద్దుల ప్రశాంత్ పటేల్ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసారపు ప్రభుదాస్, మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్, దోమకొండ రవి, లింగాల నారాయణ రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, ఎండపల్లి**

మండలంలోని పడకల్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణానికి శుక్రవారం రోజున సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక, జితేందర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులకు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు తలెత్తడంతో వీటిని నిర్మించడం ద్వారా వారి సమస్య పరిష్కారం కానుంది.ఎం ఎన్.ఆర్.ఇ .జి.ఎస్ నిధుల తో 4,00000 నాలుగు లక్షల ప్రభుత్వ వ్యయంతో వీటిని నిర్మించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ , పిసిసి కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వద్ది పురం రవి, డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల శ్రావణ్ రెడ్డి, నిమ్మ సుధాకర్, బోరకుంట రాజయ్య ,సంతోష్ ,సోమిశెట్టి రమేష్, మన్నె జితేందర్, వెంకటస్వామి, హరీష్, మల్లేష్, కృపాకర్ ,పోశయ్య, లింగయ్య ,ప్రదీప్, పాక రవి, పవన్, శ్రీను ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడి బదిలీ రద్దు చేసి తమ గ్రామానికే పంపాలని కొత్తపేట గ్రామస్తుల విజ్ఞప్తి

**సూర్య ఎండపల్లి**

తల్లిదండ్రుల తర్వాత ప్రత్యక్ష దైవం గురువు అని చెబుతారు. ఎందుకంటే తల్లిదండ్రులు కేవలం జన్మనిస్తే గురువులు మాత్రం ఆ జీవితానికి పరమార్థం చూపి సరైన మార్గంలో నడిపిస్తూ ఉంటారు అందుకే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు గురువులకు మధ్య ఒక ప్రత్యేకమైన బంధం ఉంటుంది. అనడానికి కొత్తపేటలోని మండల పరిషత్ ప్రథమి పాఠశాల ఉపాధ్యాయుడు బి .తిరుపతి లాంటి ఉపాధ్యాయుడు తమకు దొరకడం ఎంతో అదృష్టం అంటూ భావిస్తూన్నారు. గ్రామస్తులు కానీ అలాంటి ఉపాధ్యాయుల చివరికి డిప్టేషన్ పై బదిలీ అయ్యి వెళ్లిపోతున్నారని తెలిసి గ్రామస్తులు అధికారుల తీరుపై విమర్శలు చేశారు వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేటలోని ప్రభుత్వ పాఠశాలకు మూడు సంవత్సరాల క్రితం బి.తిరుపతి అనే మ్యాథ్స్, ఇంగ్లీష్ టీచర్ బదిలీపై వచ్చి. విధుల్లో చేరినప్పటి నుండి అందరిలా కాకుండా అప్పటి వరకు స్కూల్ లో ఉన్నటువంటి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి అహర్నిశలు పాటుపడి ముప్పై నుండి నలబై వరకు ఉండే విద్యార్థుల సంఖ్యను 101కు పెంచాడు. అంతే కాకుండా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసే ప్రయత్నం చేయడంతో ఆనతికాలం లోనే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులలో సదరు టీచర్ తిరుపతిపై ప్రత్యేక అభిమానం కలిగింది. ఈ క్రమంలోనే డిప్యూటేషన్ పేరుతో తిరుపతిని వెల్దుర్తి గ్రామానికి బదిలీ చేశారు. దీంతో కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యనభిసిస్తున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు,గ్రామస్తులు తిరుపతి టీచర్ ను అధికారులు బదిలీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు వెనకాడుతున్న తరుణంలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంపొందించి గ్రామ పాఠశాలకు ప్రత్యేక స్థానం కల్పించిన తిరుపతిని బదిలీ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి బదిలీనీ నిలుపుదల చేయాలని మండల, జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందిస్తున్నారు. కొత్తపేట గ్రామంలో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 101 మంది ఉండగా తిరుపతిని బదిలీ చేయకముందు ఐదుగురు టీచర్లు ఉండేవారని, తిరుపతి టీచర్ బదిలీతో కేవలం నలుగు టీచర్లతో పాఠశాలలో విద్యను ఎలా బోదిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైన జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి తిరుపతి ని కొత్తపేట గ్రామంలో యధావిధిగా కొనసాగించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## అయిల్ ఫామ్ తోటలలో పరగా సంపర్కం కోసం కిటకాల విడుదల

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల్ మండలంలో శ్రీరాములపల్లి గ్రామంలో ఉద్యాన శాఖ మరియు లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల వయసున్న ఆయిల్ పామ్ తోటలలో పరాగ సంపర్కం కోసం ఉపయోగపడే కీటకాలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 2022-23 వ సంవత్సరంలో పెట్టిన ఆయిల్ పామ్ తోటలు ప్రస్తుతం 3 సంవత్సరాల వయస్సు గలవి.ఈ సమయంలో తోటల నుండి దిగుబడి తీసుకోవడానికి ఎలైడోబియస్ కామెరూనికస్ అనే కీటకాలను విడుదల చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆయిల్ పామ్ లో ఒకే మొక్కపై ఆడ మరియు మగ పుష్పాలు పూస్తాయని, వాటిలో పరాగ సంపర్కం జరిపి పిందెలు కట్టడానికి ఈ కీటకాలు పుప్పొడిని ఆడ పూల వద్దకు చేర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని, తద్వారా పిందె కట్టే శాతం పెరిగి నాణ్యమైన దిగుబడి 6 నెలలలో చేతికి అందుతుందని తెలిపారు. ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 19107/- ఉందని, ప్రతి నెల ఆదాయాన్నిచే ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. 3 సంవత్సరాల వయసున్న అన్ని తోటలలో ఈ కీటకాలు విడుదల చేస్తామని లోహియా ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ విజయభరత్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ,జిల్లా ఉద్యాన అధికారి జి. శ్యామ్ ప్రసాద్ , లోహియా జనరల్ మేనేజర్ మురళి, ,మండల వ్యవసాయ అధికారి జ్యోతి,ఉద్యాన విస్తరణ అధికారి అనిల్, లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి విజయ్ భరత్, రైతులు పాల్గొన్నారు.

## పాడి పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపు

### - సుందరగిరి పాలకేంద్రం ఆధ్వర్యంలో

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి పాల కేంద్రం ఆధ్వర్యంలో కరీంనగర్ పశువైద్య అధికారుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో బాగంగా శుక్రవారం రోజున సుందరగిరి గ్రామంలో పాడి పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు ద్వారా 78 అవుల కు,గేదెలకు గర్బకోశ పరీక్షలు నిర్వహించి వైద్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జె డి డా?? ఎన్ లింగారెడ్డి,ఏ డి డా??వినోద్ కుమార్ స్థానిక డా?? శ్రీనివాస్ రెడ్డి ఏ ఎం సి ఛైర్మన్ కంది తిరుపతిరెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ జంగా రమణారెడ్డి, సంస్థ అధ్యక్షులు పిట్టల తిరుపతి, డైరెక్టర్లు- గందే రమేష్,గందే శ్రీనివాస్, గండికోట చిన్నశ్రీనివాస్, బట్టు మల్లయ్య,శ్రీమూర్తి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్,పత్తేమ్ రమేష్,గందే రాజు,శ్రీమతి ఎనగందుల శారద, కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్,వెంకటేష్,గంగరాజు, రాజుకుమార్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమతుల ఆహారం.. సంపూర్ణ ఆరోగ్యం

**సూర్య మల్లాపూర్**



సమతుల ఆహారం తోనే సంపూర్ణ ఆరోగ్యంగా వుంటారని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి అల్లాల వాహినీ అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలు, గర్భిణీల కు వ్యక్తి గత పరిశుభ్రత, పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ.. పోషకాహార లోపాన్ని నివారించేందుకే ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రతి ఇంటిలో పోషణపై చైతన్యం కల్పించడమే ఈ మాసం ప్రధాన ఉద్దేశ్యమని నెల రోజుల పాటు ప్రభుత్వం సూచించిన విధంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, అంగన్ వాడీ టీచర్ లు పాల్గొన్నారు.

## సింగరేణి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ లో అరుదైన శస్త్రచికిత్స

### - 8 కిలోల కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ విజయవంతంగా తొలగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్, కొత్తగూడెం లోని నిపుణ వైద్యుల బృందం 65 ఏళ్ల వయస్సు గల మహిళకు 8 కిలోల బరువు గల కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ ను విజయవంతంగా తొలగించారు. రోగి అనేక ప్రైవేట్ హాస్పిటల్ లలో తిరిగి ఎక్కడ కూడా శస్త్రచికిత్స చేయడం క్లిష్టం అని తెలిపిన తర్వాత సింగరేణి ప్రధాన ఆసుపత్రికి రావడం జరిగింది. ఈ శస్త్రచికిత్సను సింగరేణి ప్రధాన ఆసుపత్రి బృందం 19.09.2025 న కంబైన్డ్ స్పైనల్ మరియు ఎపిడ్యూరల్ అనస్థీషియా కింద నిర్వహించారు. రోగి హైపర్ టెన్షన్, అనీమియా మరియు ఇతర కో-మోర్బిడిటీలతో ఆసుపత్రికి వచ్చారు. వైద్యుల బృందం క్షుణ్ణంగా పరిశీలించి శస్త్రచికిత్సకు సిద్ధం చేసి, సఫలీకృతం చేశారు. ఇంతకు ముందు 12.09.2025 న కూడా ఇదే ఆస్పత్రిలో ఇలాంటి కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ కేసు విజయవంతంగా పూర్తి చేశారు. వరుసగా రెండు ప్రధాన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా సింగరేణి మెయిన్ హాస్పిటల్ వైద్యుల నైపుణ్యం మరియు అత్యాధునిక వైద్య సదుపాయాలు మరొక్కసారి నిరూపితమయ్యాయి. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో గైనకాలజీ, అనస్థీషియా, నర్సింగ్, పారామెడికల్ బృందాలు సమన్వయంతో పని చేశారు. రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉంది. ఈ శస్త్రచికిత్స లో సింగరేణి ప్రధాన ఆసుపత్రి గైనకాలజిస్ట్ మాలతి, జనరల్ సర్జన్ వినూత్న, అనస్థియలిస్ట్ లు కాళేశ్వర్, కృష్ణమూర్తి, రవళి లు పాల్గొన్నారు. ఈ సర్జరీ లలో పాల్గొన్న వైద్య సిబ్బందిని చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్, అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉష అభినందించారు.

## హెూం గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు.

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

### - హెూం గార్డ్స్ సిబ్బంది కి ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ పంపిణీ.

**సూర్య జగిత్యాల**



జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ ,రెయిన్ కోట్స్ ను పోలీస్ కార్యాలయంలో హెూంగార్డులకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూజిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో, చలికాలంలో హెూమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విదుల నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హెూమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని, రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సైదులు ,హెూమ్ గాడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య గ్లోబల్ పాఠశాలలో గో విజ్ఞాన పరీక్షలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు గోవులను పూజించి గోవు యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. గోవు మనకు ఏ విధంగా ఉపయోగపడుతుందో గో పెడ మూత్రం ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులకు తెలియజేశారు. గోవిజ్ఞానం, శాస్త్రీయత, గో ఆధారిత ఉత్పత్తులపై ప్రశ్నలు అడిగి, యువతలో అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది. ఈ కార్యక్రమాలు గో పరిరక్షణ, గోపూజ, గో ఉత్పత్తుల వినియోగం వంటి అంశాలపై కొత్త తరం యువతలో చైతన్యం కలిగిస్తాయని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గో సేవా విభాగం వారు బిరెల్లి సంతోష్, పాఠశాల చైర్మన్ రవీందర్ రావు, ప్రిన్సిపల్ శ్రీధర్ రావు,డైరెక్టర్లు హారిచరణ్ రావు,మౌనిక రావు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో గల గ్రామ దేవత పోచమ్మ దేవస్థాన కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు శుక్రవారం జరిగింది.ఇట్టి ఎన్నికల్లో అధ్యక్షులుగా సోమ వెంకటేష్,ఉపాధ్యక్షులు సుందరగిరి మురళి గౌడ్,కోశాధికారిగా దుంపల నరసారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా మర్రి రాజిరెడ్డి,కార్యదర్శి గా పిసరి రాములు ఎన్నికయ్యారు.కాగా నూతన కార్యవర్గాన్ని గ్రామ నాయకులు కుల సంఘాల పెద్ద మనుషులు అభినందించారు.

## జెబిసిసిఐ కమిటీలో ఐఎన్టీయూసీ కి చోటు కల్పిస్తూ కలకత్తా హైకోర్టు తీర్పు

### - ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కార్మిక హక్కులను అణగదొక్కడానికి, కోల్ ఇండియా జెబిసిసిఐ%-%11 స్టాండర్డైజేషన్ కమిటీలో ఐఎన్టీయూసీ కి చోటు ఇవ్వకుండా చేయాలని చేసిన కుట్రలను కలకత్తా హైకోర్టు తిప్పికొట్టి న్యాయం చేసిందని యూనియన్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి తెలిపారు. దీని ఫలితంగా ఈ నెల 22న జరగనున్న 6వ జెబిసిసిఐ%-%11వ స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశంలో ఐఎన్టీయూసీ యూనియన్ కూడా పాల్గొననుందని, ఫెడరేషన్ తరఫున ఆల్టర్నేట్ సభ్యులుగా ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వెజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ పేరు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఈ తీర్పుతో ఐఎన్టీయూసీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన కార్మిక హక్కులను దోచుకోలేరని అన్నారు. ఇది కార్మికుల గెలుపు, విజయమని స్పష్టం చేశారు. ఐఎన్టీయూసీ మీద కుట్ర చేసిన వారికి కార్మికులపై ఉన్న ద్వేషం, కుట్రపూరిత వైఖరిని ఈ తీర్పు బహిర్గతం చేసిందని, న్యాయం ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుందన్నారు.

# దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సీఎండీ గా సింగరేణి సీఎండీ కి అవార్డు

## - ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్‌ఆర్‌ఎం కాంగ్రెస్ వారి ద్వారా పురస్కారం ప్రదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ, గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీఎండీగా గుర్తిస్తూ ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్‌ఆర్‌ఎం కాంగ్రెస్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏసియా పసిఫిక్ హెచ్ ఆర్ ఎం కాంగ్రెస్ వారు గురువారం సాయంత్రం బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఈ అవార్డును ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ (కోల్ కత్తా) చైర్మన్ , డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.పి.బెనర్జీ, అడ్వాంటేజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట్ దియోరా తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ నూనావత్



బలరామ్ నాయక్ సంస్థ ఆర్థిక వ్యవహారాలలో ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ ప్రక్రియ చేపట్టి సంం కు బలమైన ఆర్థిక పునాది వేశారు. ము ఖ్యంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించడం కోసం రెండు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని అధ్యయనం జరుపుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కూడా దక్కించుకోవడం విశేషం. రాజస్థాన్ లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమీప గ్రామాల్లో సామాజిక బాధ్యత కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేయడాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంస్థ వ్యాపార విస్తరణలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేలకు పైగా మొక్కలు నాటడాన్ని కొనియాడారు. గత ఏడాది కాలంగా చేపట్టిన విస్తృత అభివృద్ధి, సంక్షేమ, సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. తనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంపై సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ.. ఇది సింగరేణి కార్మికులు, అధికారుల సమష్టి కృషికి దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని కోరారు.

# పర్యావరణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

## - విశ్వశాంతి పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ అనేది పరిశుభ్రత,పర్యావరణ బాధ్యత అని,పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఒక జాతీయ ఉద్యమం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత,విద్యాన్వేష్,ఉపాధ్యాయులు మహేష్,రంజిత్, అప్సర్, షారూ,రజిత,సంజన,ఇందుజ,మంజుల,శ్రీజ, సౌజన్య, నిహారిక ,కవిత,స్రవంతి,సాయి హర్ష,మమత, అనూష తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం..

**సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి మండల విద్యాధికారి కేంద్ర కార్యాలయంలో అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెర్ప్ వివోఎ ఉద్యోగులతో శిక్షణ సమావేశం నిర్వహించారు, మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించరు. వారు మాట్లాడుతూ 100%అక్షరాస్యత సాధించడానికి మనకు లభించిన గొప్ప అవకాశం ఉల్లాస్ ప్రోగ్రాం అని, దీని ద్వారా పెరంట్స్ కు కొంతవరకైనా అక్షర జ్ఞానం సాధిస్తే ఆ ఇల్లు విద్యానిలయంగా మారుతుందని, మానవ సేవయే మాధవ సేవ అని అన్నారు. ఈ ప్రోగ్రాం నిర్వహణ మండల రిసోర్స్ పర్సన్స్ గంగాధర కనుకయ్య,సురేందర్ స్వామి చేసారు,కార్యక్రమంలో ఎంఈఓ శ్రవణ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోను భూమయ్య,బొలుగం శ్రీనివాస్,ఉషారాణి, సెర్ప్ ఎపిఎం జయసుధ,కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ గడదాసు సత్యనారాయణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గ్రామ వివోఎ లు క్లస్టర్ సీఆర్పీలు,ఐఈఆర్పి ఎమర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గామాత నవరాతరోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న దుర్గామాత నవరాతరోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం బీజేపీ జిల్లా కార్యదర్శి మచ్చగిరి రాము ఆవిష్కరించి తొలి కర పత్రాన్ని కాంగ్రెస్ నాయకుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి కి అందజేశారు. ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగపెల్లి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోలేటి చంద్రశేఖర్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు తో పాటు ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలి

## - జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఉద్యోగ విరమణానంతరం శేష జీవితం గడపాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. శుక్రవారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్ విభాగం జనరల్ మేనేజర్ డి.వి.సుబ్రహ్మణ్యం ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి.వి. సుబ్రహ్మణ్యం సింగరేణి సంస్థలో వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, జనార్దన్ రెడ్డి, రాజారెడ్డి, బి.సుదర్శనం, ఉదయ్ భాస్కర్, షబ్బీరుద్దీన్, రాజేశ్వరి, శ్యామల, మేఘన, ప్రవీణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో రాజమౌళి అహర్నిశలు కృషి

## - మండల విద్యాధికారి విజయ్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి లో హెడ్ మాస్టర్ మేరుగు రాజమౌళి అహర్నిశలు కృషి చేసారని మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గర్రెపల్లి లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు ప్రమోషన్ పై మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ గా వెళ్లిన మేరుగు రాజమౌళి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ గురుకుల పాఠశాల ఎంట్రన్స్ లో 100 శాతం ఫలితాలు సాధించడం, 2024-25వ సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లా ఎఫ్ఎల్ఎన్ చాంపియన్ గా పాఠశాల నిలపడం, గ్రామంలోని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివేలా చేయడం, పాఠశాల అభివృద్ధిలో అహర్నిశలు కృషి చేసిన రాజమౌళి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మమత, పిఆర్ టియు కమాన్పూర్, ముత్తారం, మంథని అధ్యక్షులు గసిగంటి రమేష్, మారెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు నాంపల్లి రాజ్ కుమార్, సూదిరెడ్డి శ్రీనివాస్ ,శ్రీధర్, ప్రేమలత , రమణారెడ్డి, సమత, సతీష్, ప్రభాకర్ గుప్తా, ఎమ్మార్సీ సిబ్బంది, ఏఏపిసి చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిల్లలతో మొక్కలు నాటడంలో కథలాపూర్ మొదటి స్థానం

## - మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**




కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎక్ పేడ్ మా (తల్లి పిల్లలతోమొక్క నాటడం కార్యక్రమం) జిల్లాలో మండలం మొదటి స్థానంలో ఉందని శుక్రవారం మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు.విద్యార్థులు సామజిక స్పృహతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. మండలంలో 57 పాటశాలలో 6445 మంది విద్యార్థులు చదువుతుండగా 4475 మంది విద్యార్థులు తమ తల్లితో మొక్కలు నాటారని వాటిని ఏ కో క్లబ్ లో అప్లోడ్ చేస్తున్నామని తెలిపారు.

# అతివలకు ఆరోగ్య భరోసా

## - స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'స్వస్త్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మాధవి గైనకాలజిస్ట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వాహినీ లు శుక్రవారం కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు.రుతుక్రమ పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.మహిళలు ఎలాంటి అపోహలు లేకుండా స్పెషల్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ అతివలకు ఆరోగ్య భరోసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శకుంతల, విజయ, ల్యాబ్ టెక్నీషియన్ ఉమాదేవి,ఫార్మసిస్ట్ మహేశ్వరి, స్టాఫ్ నర్స్ సుమలత, మధులత లు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మచ్చగిరి రాము కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన మచ్చగిరి రాముని శాలువాతో సన్మానం చేయడం జరిగింది. గతంలో మచ్చగిరి రాము కమాన్ పూర్ ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శిగా, కమాన్ పూర్ ఉమ్మడి మండల అధ్యక్షులుగా, మంథని నియోజకవర్గ సభ్యత్వ ఇన్చార్జిగా, మొన్నటి ఎమ్మెల్సీ ఎలక్షన్ మంథని నియోజకవర్గం ఇన్చార్జిగా పని చేయడం జరిగింది. ఈ సందర్భంగా మచ్చగిరి రాము మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి, మంథని నియోజకవర్గ, కమాన్ పూర్ బిజెపి మండల సీనియర్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

# మధుయాష్కిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ను శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హైదరాబాద్ లోని మధు యాష్కి స్వగృహంలో పరామర్శించారు.ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ మధు యాష్కి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్,జువ్వాడి ఆశ్రీత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన డిజిఎం ను పరామర్శించిన బీసీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3%ఙ% ఏపీఏ డివిజన్ బీసీ%ఙ%ఓబిసి లైజన్ ఆఫీసర్, ఐఈడీ డిజిఎం కాలెపు చంద్రశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా సింగరేణి బిసి-ఓబీసీ సంఘం నాయకులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బిసి-ఓబీసీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నల్లపూరి రమేష్, సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు ప్రకాష్, నరేంద్ర బాబు, పేరం రమేష్, సెంట్రల్ కమిటీ నాయకులు బత్తుల రమేష్, బత్తుల పోశం, తదితరులు పాల్గోన్నారు.

# సింగరేణి ఉద్యోగం కాపాడుకోకపోతే భవిష్యత్తు ఉండదు

## -141 మంది గైర్హాజరు ఉద్యోగులకు పిలుపు -75 మంది కౌన్సిలింగ్ కు హాజరు

## -అడ్రియాల ప్రాజెక్ట్ ఆఫీసర్ కొడెం జనార్ధన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఉద్యోగం కాపాడుకోకపోతే భవిష్యత్తు ఉండదని అడ్రియాల ప్రాజెక్ట్ ఆఫీసర్ కొడెం జనార్ధన్ అన్నారు. శుక్రవారం సెంటినరీకాలనీ లోని సిఎన్ సిఓఎ క్లబ్ నందు గైర్హాజర్ అవుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఈ సంవత్సరం జనవరి నుంచి ఆగస్టు 31 వరకు 80 పనిదినాలు (మస్టర్లు) కూడా చేయని ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులను పిలిచి వారి సాధకబాధలను అధికారులు పంచుకున్నారు. అడ్రియాల లాంగ్ వాల్ గనిలో గైర్హాజరు అవుతున్న 141 మంది ఉద్యోగులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు. 75 మంది మాత్రమే కౌన్సిలింగ్ కు హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.



వీరి గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులు కంపెనీ అందించే వైద్య సదుపాయాలను ఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యంతో విధుల్లో చేరాలని,ఉద్యోగుల గైర్హాజరు కారణంగా మీ కుటుంబ సమస్యలతో పాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, మీ కుటుంబ సభ్యుల భవిషత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలని అడ్రియాల లాంగ్ వాల్ గని ప్రాజెక్ట్ ఆఫీసర్ కొడెం జనార్ధన్ అన్నారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది పదోన్నతులు సాధిస్తున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకవాలని, విధులకు సక్రమంగా హాజరు కావాలని తెలిపారు. గైర్హాజరు కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు భవిష్యత్తులో తమ ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని, రానున్న 3 నెలల లో నిర్దేశించిన మాస్టరు చేయనియెడల తగిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమ ంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, డివైపిఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓలు పి.రాజేశం, రవిచంద్ర, సంక్షేమ అధికారి మధు, ఫిట్ సెక్రటరీలు గంగాధర్, శర్వాన్, సేవా సంయుక్త కార్యదర్శి బి.అరుణ, అధికారులు, ఉద్యోగులు, సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సైకిళ్ల పంపిణితో.. విద్యార్థులకు సమయం ఆదా...

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**

పదో తరగతి విద్యార్థులకు సైకిల్ల పంపిణీతో సమయం ఆదా అవుతుందని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ అన్నారు. మోదీ కానుకగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 26 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకట నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం సైకిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోడె రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ బాగా చదివి మంచి ఉత్తీర్ణతను రిటర్న్ గిఫ్ట్ గా ఇచ్చి బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు తొట్ల మల్లేష్ యాదవ్ నామాపురం విగ్నేష్ గౌడ్ నాయకులు ఎలేందర్ సర్వోత్తమ్ ఆంజనేయులు నాగరాజ్ రెడ్డి సందీప్ రెడ్డి రాంరెడ్డి ఆంజనేయులు మణిదీప్ రెడ్డి ఆంజనేయులు రాజమల్లయ్య మధు దేవరాజ్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే దేశ భవితవ్యానికి పునాది... బాల్యం భవిష్యత్తుకు బాటలు వేద్దాం...

**- కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**

**సూర్య కోరుట్ల టౌన్**



నేటి బాలలే రేపటి భారత దేశ భవితవ్యానికి పునాది అని,బాల్యం భవిష్యత్తుకు బాటలు వేసేందుకు లయన్స్ క్లబ్ సేవా భావంతో పని చేస్తుందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు.శుక్రవారం కోరుట్ల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమంలో భాగంగా ఏసుకొని గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువుల వితరణ చేశారు.ఈ సందర్భంగా కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ సేవే లక్ష్యంగా పెట్టుకొని లయన్స్ క్లబ్ పని చేస్తుందని ఇందులో భాగంగా గడ్డమీది ఎల్లయ్య గౌడ్-పుష్ప స్మారకార్థం కుమారుడు,కోడలుసునీల్ కుమార్-లహరి సేవా దృక్పథంతో కోరుట్ల ఏసుకొని గుట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులు, అంగన్ వాడీ చిన్నారులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు,గ్లాసులు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి,కోశాధికారి నల్ల గంగాధర్,లయన్స్ గుంటుక సురేష్ బాబు,ఆడెపు మధు,అజయేందర్ రావు,ధనుంజయ్,గాజంగి నాగభూషణం,కేజీ కృష్ణ,పుప్పాల ప్రభాకర్,భూ%శీ%రెడ్డి,పడాల నారాయణ గౌడ్,గంగుల రాజశేఖర్,కల్లెం గంగారెడ్డి,బెజ్జంకి శ్రీనివాస రావు,ప్రధానోపాధ్యాయులు అజయ్,టీచర్లు,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలి.

**- హుజురాబాద్ ఏసిపి మాధవి.**

**సూర్య,శంకరపట్నం .**

నేటి యువత సోషల్ మీడియాకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున శంకరపట్నం మండలంమెట్పల్లి గ్రామంలో పోలీసులు కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులలో ఇండ్లను పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఇంటి ముందు ఉన్న వాహనాల ధ్రువపత్రాలను తనిఖీలు చేసి ఎలాంటి ధ్రువపత్రాలను లేని 52 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత సానుకూల లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ తనిఖీల్లో హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్ , ఎస్సై శేఖర్ పోలీసులు పాల్గొన్నారు.

# కార్మికులకు 35 శాతం లాభాల వాటా వెంటనే చెల్లించాలి

**- ఏఐటియుసి నాయకుల డిమాండ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులకు 35 శాతం లాభాల వాటా వెంటనే చెల్లించాలని ఏఐటియుసి యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి.రావు డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సంస్థకు వచ్చిన లాభాలను నేటి వరకు యాజమాన్యం లాభాలను కుట్ర పూరితంగా ప్రకటిం చకపోవడం నిరసిస్తూ ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సి అండ్ ఎండి, డైరెక్టర్ స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ లో ఒప్పందం కుదుర్చుకున్న అగ్రిమెంట్లను వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని, 2024-2025 సంవత్సరానికి సంబంధించిన నికర లాభాలను వెంటనే ప్రకటించి దానిలో 35 శాతం వాటా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ జూపాక రామ్ చందర్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఏం.ఆర్.సి రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటిరావు, బ్రాంచ్ కార్యవర్గం అన్ని గనుల , అన్ని డిపార్ట్మెంట్ల ఫిట్ కార్యదర్శులు, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, షిఫ్ట్ సెక్రటరీలు, సేఫ్టీ, వర్క్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ, క్యాంటీన్ కమిటీ మెంబర్స్, పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన పురస్కరించుకుని రాష్ట్ర , జిల్లా పార్టీ పిలుపుమేరకు వీర్నపల్లి మండలం హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి ఆధ్వర్యంలో సేవ పక్షం (సేవ పక్వాడా) కార్యక్రమం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బండారి మహేష్, బానోత్ శ్రీనివాస్, నాయక్ ,బోడ వెంకటేష్, ఎగిలం జనార్ధన్, తౌటు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

**- పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో సేవా పక్షంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ప్రధాన రహదారిపై ఉన్న పిచ్చి మొక్కల్ని తొలగించారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్ల పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమం కింద శ్రీనగర్ కాలనీలో స్వచ్ఛభారత్ చేపట్టారు.రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చారు.రోడ్డు కిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తూ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్,పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కృత స్వచ్ఛ భారత్ మిషన్ను భాజపా కేవలం నినాదంగా కాకుండా,ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే ఉద్యమంగా కొనసాగిస్తోందన్నారు. పట్టణ ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం మా ప్రధాన ధ్యేయమని, ప్రజల పన్నులతో ఏర్పడిన మౌలిక వసతులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు.సిరిసిల్ల పట్టణాన్ని పరిశుభ్రమైన అభివృద్ధి చెందే మోడల్ పట్టణంగా మార్చడానికి బిజెపి కట్టుబడి ఉందని వారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, జిల్లా కార్యదర్శి కర్నే హరీష్,మహిళా మోర్చా నాయకురాలు వేముల వైశాలి,పండుగ మాధవి, పట్టణ ఉపాధ్యక్షులు మోర శ్రీహరి,అంకారపు రాజు,నరసయ్య,దేవరాజు,ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్,కొండ నరేష్, అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్,కార్యదర్శి సూరం వినయ్, నాయకులు చొక్కి శ్రీనివాస్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసేడులో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో శుక్రవారం స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా జనరల్ ఫిజీషియన్ చే, స్పెషలిస్ట్ డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ తులసీదాస్ మండల పి హెచ్ సి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీపీ షుగర్ రక్తహీనత వంటి టెస్టులు చేసి మందులు అందించడం జరిగిందని, ప్రైవేట్ లో బీపీ షుగర్ మందులు వాడుతున్న వారికి గవర్నమెంట్ లో ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి మహి ళ తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, రక్తహీనత డెంగ్యూ మలేరియా వంటి టెస్టులకు పూర్తిస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇల్లంద కుంటలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యులు డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ హిమజ, వైద్య సిబ్బంది శ్యామల, సత్య, బాలశౌరి, ఆశాలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.